విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు
శనివారం 01 మార్చి 2025 8 పేజీలు

అంకెల గారడీ బడ్జెట్

- హామీలు అమలకు నిధులు కేటాయింపు ఊసే లేదు..
- రైతుకు, మహిళలకు, యువతకు తీవ్ర అన్యాయం..
- ప్రజలను నిట్టనిలువున మోసం చేసిన కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-విజయవాడ: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత తొలిసారిగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2025-26వార్షిక బడ్జెట్‌పై పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఆచరణ సాధ్యంకాని అంకెల గారడీతో బడ్జెట్ రూపకల్పన చేసి ప్రజలను నిట్టనిలువున మోసం చేయడమేనని మండిపడుతున్నారు. గద్దెనెక్కడానికి ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు ఇచ్చిన హామీలకు ఎటువంటి నిధులు కేటాయించకపోవడంతో నిరాశకు గురిచేసింది. పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ లో అయినా హామీల అమలుకు నిధులు కేటాయింపులు చేస్తారని ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూశారు. ఇది పేదల వ్యతిరేక బడ్జెట్. మహిళలకు సూపర్ సిక్స్ లో పెద్దపీట వేస్తున్నామని హామీలు ఇచ్చారు. కానీ నేడు బడ్జెట్ లో వాటికి సంబంధించిన కేటాయింపులు కనిపించడం లేదు. మేనిఫెస్టోలో పెట్టిన ఏ అంశాన్ని అమలు చేసే పరిస్థితి లేకపోవడం వ్యవసాయం, ఇరిగేషన్, సంక్షేమ కార్యక్రమాలకు గత బడ్జెట్‌కన్నా పెరుగుదల పెద్దగా లేదు. పైగా తల్లికి వందనం కేటాయింపులు తగ్గాయి. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలకు కేటాయింపులు చూపినా టిడిపి కూటమి మేనిఫెస్టోలో పేర్కొన్న యువతకు నిరుద్యోగ భృతి గురించి మాట మాత్రం ప్రస్తావించకపోవడం అన్యాయం. ఇప్పటికే మెగా డిఎస్సీ రాకపోవడం, గ్రూప్ 2 పరీక్ష విషయంలో నిరాశ చెందిన యువతకు ఈ బడ్జెట్ హతాశులను చేసింది. ఆప్కాస్ రద్దు చేసి తిరిగి పాత కాంట్రాక్టు పద్ధతి పునరుద్ధరించడం ఉద్యోగులు, కార్మికుల్ని అభద్రతకు గురిచేస్తుంది. గత ఏడాది ఆందోళన చేసిన అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్ వర్కర్లకు ప్రతిపక్షంలో ఉండగా న్యాయం చేస్తామని -మిగతా 2 లో ...

ఇది అప్పుల బడ్జెట్

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అప్పులకుప్పల బడ్జెట్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. గుంటూరు మల్లయ్యలింగం భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో -మిగతా 2 లో ...

'వరికపుడిశల'కు నిధులు కేటాయించకపోవడం విచారం

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ. మారుతీ వరప్రసాద్



విశాలాంధ్ర-వినుకొండ : అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో పల్నాటి ప్రాంత ప్రజల దశాబ్దాల కల లక్షల ఎకరాల సాగు భూమి కి నీరు త్రాగునీరు లభించే ప్రధానమైన ప్రాజెక్ట్ అయిన వరికపూడి శల ప్రాజెక్టుకు -మిగతా 2 లో ...

మైనింగ్ తవ్వకాల్లో

నిబంధనలు ఉల్లంఘన

రాంకో హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: జగ్గయ్యపేట మండలం జయంతిపురం గ్రామంలో రాంకో సిమెంట్ లిమిటెడ్ కర్మాగారం యాజమాన్యం సున్నపు రాయి తవ్వకాలు కోసం పర్యావరణ పరిరక్షణ ప్రజాభిప్రాయ సేకరణని చేపట్టింది. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ముఖ్య అతిథిగా యన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీశా మరియు నందిగామ ఆర్డీఓ రవీంద్ర, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ లు పాల్గొన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ రాంకో సిమెంట్ లిమిటెడ్ కర్మాగారం ప్రజలకు చేస్తున్న కొన్ని సేవల గురించి కొనియాడారు. ఈ సందర్భంలో రాంకో సిమెంట్ యాజమాన్యం జగ్గయ్యపేట ప్రాంతంలో సీఎస్ఆర్ నిధుల నుండి గృహాలు లేని నిరుపేదల కోసం ఉచితంగా రాంకో వారు గృహాలను మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. వృక్షో రక్షితి రక్షితః అన్న పెద్దల మాట గుర్తు చేస్తూ సహజ వనరులు,సహజ సంపదను కాపాడుకోవటానికి వృక్షాలను పెంచి, గ్రీన్ బెల్ట్ డెవలప్ చేయాలన్నారు. కాలుష్య నియంత్రణా మండలి అనుమతులు మంజూరు చేసిన తరువాత ఈ ప్రాంతంలో ఏమి జరుగుతుందో అధికారులు పర్యవేక్షణ చేయటం లోపభూయిష్టంగా ఉందన్నారు.సున్నపు రాయి కోసం లోతైన గుంతలను సీపీఐ తరుపున పరిశీలించామని, కాని లోతైన గుంతలను తీసిన తరువాత యాజమాన్యం వారు వాటిని గాలికి వదిలేయడంతో భూగర్భ జలాలు అంతరించే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు.లోతైన గుంతలలో సమీప దూరంలో గల పాలేరు వాగు నీరు చేరడంతో ఈ ప్రాంతం అంతా తటాకంలా కానిస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు కాలుష్య భారి నుండి ప్రజలను కాపాడే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠ ప్రసాద్, పట్టణ నాయకులు షేక్ అసదుల్లా, మేటికల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నాయకులు యంగ్రాతి భాను తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా 'పల్నాడు'

పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడును డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయం, ఉమ్మడి భాగస్వామ్యంతో జిల్లాలో డ్రగ్స్ జాడ్యంపై పోరాటం చేయాలన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావుతో కలిసి బాలలు-మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలపై పోలీసు శాఖ, విద్యాశాఖ, ఎక్సైజ్‌శాఖ, సాంఘిక సంక్షేమశాఖ, పంచాయతి రాజ్‌శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ, వైద్య, ఆరోగ్యశాఖ, రైల్వే మొదలగు శాఖలకు సంబంధించి ఉన్నతాధికారులతో కలెక్టర్ అరుణ్ బాబు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలో డ్రగ్స్ నియంత్రణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులకు డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. మెడికల్ షాప్స్, మద్యం దుకాణాల్లో -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఇది అప్పుల బడ్జెట్

ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ అతీగతిలేని బడ్జెట్ అని అన్నారు. దిశానిర్ధేశం లేదని, ప్రజలను మభ్యపెట్టడానికి చేసిన ఓ పెద్ద ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా జగన్ బాటలోనే పయనించిందని విమర్శించారు. రూ.3,22,359 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రతిపాదించారని, రెవిన్యూలోటు రూ.33,185 కోట్లు, ద్రవ్యలోటు రూ.79,926 కోట్లు చూపించారని, అయితే ఇంత లోటును ఎలా పూడుస్తారు? అప్పులు చేస్తారా? ఆస్తులు అమ్ముతారా? లేక ప్రజలపై భారం మోపుతారా అనే దానిపై స్పష్టతలేదని అన్నారు. వ్యవసాయ రంగానికి, నీటిపారుదల రంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, సాగునీటి రంగానికి కనీసం 10 శాతం కేటాయింపులు లేవని అన్నారు. పోలవరం కాకుండా రాష్ట్రంలో సాగునీటికి రూ.77,845 కోట్లు కావాలని, ఒక్క రాయలసీమకే రూ.40,480 కోట్లు అవసరమని అన్నారు. ఈ అరకొర కేటాయింపులతో కచ్చితంగా రాయలసీమకు అన్యాయం జరుగుతుందన్నారు. ధరల స్థిరీకరణకు రూ.4,500 కోట్లు అవసరం, కానీ రూ.300 కోట్లే కేటాయించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్నదాత సుఖీభవకు రూ.10,400 కోట్లు అవసరం కాగా రూ.6,300 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు.

'వరికపుడిశల'కు నిధులు కేటాయించకపోవడం విచారం

నిధులు కేటాయించకపోవడం బాధాకరమైన విషయమని, కనీసం ఆ ప్రాజెక్టును త్వరలో ప్రత్యేక కేటాయింపులతో నిర్మిస్తాము అనే పదాలు కాని లేకపోవడం విచారకరమని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ దశ దిశ లేనిదని వ్యవసాయానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు లక్షలాదిగా ఎదురుచూస్తున్న రైతులకు మేలు చేసే విధంగా లేదని, ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించి సూపర్ సిక్స్ పథకాలకు నిధుల కేటాయింపు లేకుండా ఉన్నదని, గిట్టుబాటు ధర లేక రైతాంగం అల్లాడుతుంటే ధరల స్థిరీకరణకు కేవలం 300 కోట్లు కేటాయించడం దారుణం అన్నారు. రాష్ట్రంలో సుమారు 85 లక్షల మంది విద్యార్థులకు కేటాయింపులు కాని వైద్యానికి పట్టణాలు గ్రామీణ ప్రాంతాలలో హాస్పిటల్స్ నిర్మాణానికి నిధుల కేటాయింపు సరిపోయే రీతిలో లేవని ఆయన అన్నారు. 50 లక్షల మంది గా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి పథకం ఊసె లేదని జాబ్ క్యాలెండర్ ప్రస్తావన రాలేదని రాజధాని కేటాయింపులు అరకొరగా ఉన్నాయని శుక్రవారం ప్రకటించిన బడ్జెట్ పై ఆయన పత్రిక ప్రకటనలో తెలిపారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా 'పల్నాడు'

తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, లిక్కర్ షాపులు, బార్లు పాఠశాలలకు దూరంగా తరలించాలన్నారు. విద్యాలయాల్లో క్యాంపస్ క్లబ్స్ ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలు, వారి తల్లిదండ్రులతో కలిసి కమిటీలు, మీటింగ్‌లు జరపాలని విద్యాశాఖను ఆదేశించారు. ప్రతి మూడు నెలలకొకసారి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల నియంత్రణకి సంబంధించిన శాఖల ప్రధాన అధికారులతో సమీక్ష జరిపి తగు చర్యలు తీసుకోవాలని, పిల్లలకు సంబంధించిన అంశాలలో సహాయం కావలసినవారు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయబడిన డీసీపీయూ ద్వారా బాలలకు రక్షణ, సంరక్షణ అందించబడుతుందని స్పష్టం చేశారు. ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీసు శాఖ వైపు నుంచి మత్తు పదార్థాల నివారణపై మెరుగైన ప్రచార వీడియోలు రూపొందిస్తామన్నారు. మత్తుకు బానిసైన వ్యక్తులను నేరస్తులుగా కాకుండా బాధితులుగా చూడాలని, డీ-అడిక్షన్ కేంద్రాల సహకారంతో వారిని మామూలు మనుషులుగా మార్చే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అంకెల గారడీ బడ్జెట్

చెప్పి, ఇప్పుడు అధికారానికి వచ్చిన కూటమి ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో వారికి మొండిచెయ్యి చూపడం దుర్మార్గమని మండిపడుతున్నారు.

హామీలకు పొంతనలేని బడ్జెట్

సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు

ఎన్నికల సమయంలో యువతకు, మహిళలకు, రైతుకు ఇచ్చిన హామీలకు పొంతనలేని బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టడాన్ని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు విమర్శించారు. ప్రతినెల యువతకు భరోసాగా నిరుద్యోగతి భృతి రూ3000 ఇస్తామని చెప్పిన హామీని బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు జరపకపోడాన్ని మోసినట్లు కాదని అని ప్రశ్నించారు. మహిళాశక్తి కింద 19 నుంచి 59 సంవత్సరాలు మహిళలకు ప్రతినెలా రూ1500 చొప్పున ఇస్తామని ఇచ్చిన హామీకి నిధులు కేటాయింపులు జరగలేదు, తల్లికి వందనం పథకం కింద మే నెల నుంచి ఇస్తామని చెప్పారు. ఆచరణకు సాధ్యంకాని బడ్జెట్‌లో సముచితమైన నిధులు కేటాయింపులు జరగలేదని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం, గ్యాస్ సిలెండర్‌లకు సంబంధించిన సంఖ్యా పరంగా అరకొర నిధులు కేటాయింపులు అంకెల గారడీ బడ్జీట్‌గా ప్రవేశపెట్టి మరోమారు ప్రజలను మోసం చేయడమేనని జి కోటేశ్వరరావు పేర్కొన్నారు.

యువజన రంగానికి తీవ్ర అన్యాయం

ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు.

బడ్జెట్లో యువజన రంగానికి, నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని నిరుద్యోగ భృతి ఊసే లేదని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు విమర్శించారు.

అంకెల బడ్జెట్ : రామాంజనేయులు

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కేవలం అంకెలు కనపడుతున్నాయని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు శుక్రవారం విడుదల చేసిన ఒ ప్రకటనలో విమర్శించారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న వృత్తి దారుల సంక్షేమం కోసం బడ్జెట్లో చూపెడుతున్న కేటాయింపులు లెక్కలు మాత్రమే కనపడుతున్నయని అన్నారు. చేతి వృత్తిదారుల దారుల నైపుణ్యం అభివృద్ధి కోసం రూ.1228 కోట్లు,ఆదరణ పథకం కింద కేటాయించిన రూ.1000 కోట్లు చాలా నామ మాత్రంగా కేటాయించారన్నారు. వృత్తి నైపుణ్యంతో సమాజానికి సేవలంది స్తూ అనేక ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తున్న చేతి వృత్తి దారుల జీవన పరిస్థితుల మెరుగుదల కోసం ఈ కేటాయింపులు ఏమాత్రం చాలవు. బీసీల సంక్షేమం కోసమే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్లో నేతి బీరకాయలో నెయ్యి ఉన్నచందంగా చేతి వృత్తిదారులకు మొండిచేయి చూపించారని ఈ బడ్జెట్ వల్ల చేతి వృత్తి దారులకు ఒరిగిందేమీ లేదని రామాంజనేయులు పేర్కొన్నారు.

GREF ఆఫీసర్ కుమారుని పేరు మార్పు

నేను **GO.005354M, AE (civ)** మండవ సురేంద్రబాబు గారి కుమారుడు మండవ రోహిత్ నుండి రోహిత్ మండవగా నా పేరును నాగాలాండ్ రాష్ట్రం, డిమాపూర్, సబ్ డివిజనల్ ఆఫీసర్ (సివిల్) & ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ ముందు అఫిడవిట్ నెం. **481** తేదీ **26-9-2024** ద్వారా మార్చబడినది.

డిపోనెంట్

NOTICE

IN THE HON'BLE COURT OF THE PRL. JUNIOR (JUNIOR DIVISION) JUDGE: VIJAYAWADA

O.S.NO. 776/2021

Between :
M/s Prakash Arts Pvt., Ltd., Vijayawada - Plaintiff

AND

M/s Glad Communications Pvt., Ltd., and others - Defendants

To

1. M/s Glad Communications Pvt., Ltd., Rep. by its Managing Director, P.M.T. Abdul Rahman, siautate at 3737, 10th Cross 13th Main, HAL 2nd Stage, Indiranagar, Bangalore 560038.

2. P.M.T. Abdul Rahaman, Managing Director, M/s Glad Commuincations Pvt., Ltd., 3737,10th Cross 13th Main, HAL 2nd Stage, Indiranagar, Bangalore 560038.

3. R.Lokesh Kumar, Director, M/s Glad Communications Pvt., Ltd., 10th Cross 13th Main, HAL 2nd Stage, Indiranagar, Bangalore 560038.

The above named Plaintiff filed the above against you for recovery of suit amount and said suit was posted to **18-03-2025** for your appearance. You have to attend at **10.30 AM** on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.

(By Order of the Court)

Ch.Ajay Kumar, Advocate
Jadagamvari Street
Suryaraopet, Vijayawada-2.
Vijayawada, Dt. 27.02.2025

రాష్టాభివృద్ధికి బడ్జెట్ అనుకూలం : వక్కలగడ్డ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ అన్నివర్గాల వారికి ప్రయోజనం కలిగే విధంగా ఉందని ముఖ్యంగా చిన్న పరిశ్రమల అభివృద్ధికి ఎంతో మెలు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ చాంబర్ ఆఫ్ కామర్అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు తెలిపారు. అన్ని రకాలుగా రాష్టాభివృద్ధికి ఈ బడ్జెట్ ఉందని ప్రధానంగా జలవనరులు, రోడ్లుభవనాలు, పంచాయితీల, విద్యుత్, అరోగ్యం వంటి వాటికి తగిన ప్రాధాన్యత ఇచ్చారన్నారు.అలాగే వ్యాపార వాణిజ్య,పారిశ్రామిక అభివృద్ధికి రూ.3196 కోట్లు కేటాయించటం వలన అన్ని వర్గాల వ్యాపారస్తులకు ప్రయోజనం చేకురుతుందన్నారు.కూటమి భ్రుత్వం వచ్చాక మొదటి సారిగా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి ందని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు దిశగా కేటాయింపు చేయటం వలన ఇది అన్ని రకాలుగా మంచి బడ్జెట్‌గా అభివర్ణించారు.

వ్యవసాయం, నీటి పారుదల రంగానికి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత : ఆళ్ల

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్ స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసేలా వుందని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, జలవనరుల రంగ నిపుణులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. శుక్రవారం విజయవాడలోని సాగునీటి వినియోదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించి, పంటలకు మద్దతు ధర కల్పించేలా, రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచేలా కేటాయింపులు జరపటం చారిత్రాత్మకమన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, చందర్లపాడు

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.ఎ/02/2025 — తేదీ : 28-2-2025

ఎన్.టి.ఆర్.జిల్లా, చందర్లపాడు మండలం, **చందర్లపాడు** గ్రామపంచాయతీ పరిధిలో **2025-2026** సంవత్సరమునకు అనగా **ది.01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు** కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు **4-3-2025న 10.30గంటల వరకు** పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం 1.00గం.లకు** హాజరైన టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు, షరతులకు ఈ కార్యాలయము పనిచేయు వేళల్లో తెలుసుకొనగలరు.

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణ - 07	2025-2026	2000/-
2.	తాగునీటి సరఫరా - 02	1-4-2025 నుండి	
3.	ఎలక్ట్రీషియన్ - 02	31-3-2026 వరకు	

సం/- కె. పున్నమ్మ, సర్పంచ్, చందర్లపాడు — సం/- ఎం. సాయిరామ్, పంచాయతి కార్యదర్శి, చందర్లపాడు

గ్రామ పంచాయితీ కార్యాలయము, ముప్పాళ్ళ

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.ఎ/03/2025 — తేదీ : 28-2-2025

ఎన్.టి.ఆర్.జిల్లా, చందర్లపాడు మండలం, **ముప్పాళ్ళ** గ్రామపంచాయతీ పరిధిలో **2025-2026** సంవత్సరమునకు అనగా **ది.01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు** కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు **4-3-2025న 10.30గంటల వరకు** పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం 1.00గం.లకు** హాజరైన టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు, షరతులకు ఈ కార్యాలయము పనిచేయు వేళల్లో తెలుసుకొనగలరు.

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణ - 04	2025-2026	2000/-
2.	తాగునీటి సరఫరా - 01	1-4-2025 నుండి	
3.	ఎలక్ట్రీషియన్ - 01	31-3-2026 వరకు	

సం/- కె. వీరమ్మ, సర్పంచ్, ముప్పాళ్ళ — సం/- ఎం. సాయిరామ్, పంచాయతి కార్యదర్శి, ముప్పాళ్ళ

గ్రామ పంచాయితీ కార్యాలయము, కూచిపూడి

టెండరు ప్రకటన

తేదీ : 24-2-2025

కృష్ణాజిల్లా, మొవ్వ మండలం, కూచిపూడి గ్రామ పంచాయతీనందు కాంట్రాక్టు లేబర్ పోస్టులను **2025-2026**గాను **ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 తేదీ వరకు** ఈ దిగువ ఉదహరించబడిన షెడ్యూలు దాఖలా ఎనిమిదిమంది **(8)** సేవలను టెండరు పద్ధతిపై వినియోగించుకొనుటకుగాను **ది. 04-03-2025వ** తేదీన కూచిపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంనందు **ది. 04-03-2025వ తేదీన ఉదయం 10.30ల నుండి 2.00గం.ల వరకు** సీల్డు టెండరులను స్వీకరించబడును. మరియు అదేరోజున మధ్యాహ్నం 2.00గంటలకు హాజరు అయిన టెండరుదారుల సమక్షంలో సదరు సీల్డు టెండరులను తెరవబడును. మిగిలిన వివరములను గ్రామ పంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	సంవత్సరము	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు	రిమార్క్స్
1	పారిశుద్ధ్యపు పనివారు (స్వీపర్స్)-5	2025-26	01-04-2025 టు 31-3-2026	1000/- (ఒక్కరికి)	
2	వాటర్ ట్యాంక్ ఆపరేటర్స్-2	2025-26	01-04-2025 టు 31-3-2026	1000/- (ఒక్కరికి)	
3	ఎలక్ట్రీషియన్-1	2025-26	01-04-2025 టు 31-3-2026	1000/- (ఒక్కరికి)	

నోట్ : 1. సదరు సీల్డు టెండరులు దాఖల చేయువారు గతములో పనిచేసిన వారికి గత అనుభవము కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. సదరు సీల్డు టెండరులు విషయములో పూర్తి అధికారము గ్రామ పంచాయతీ వారికి కలదు. 3. గ్రామ పంచాయతీ నగదు నిల్వబట్టి జీతము రోజువారీ వేతనము చెల్లించబడును.

సం/- కె. వెంకటరమణ విజయలక్ష్మి, సర్పంచ్, చందర్లపాడు — సం/- కె.పుష్పనాథం, పంచాయతి కార్యదర్శి, చందర్లపాడు

అజయ్ కుమార్ ఘోష్ చిరస్మరణీయుడు

సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: నిస్వార్థ ప్రజా సేవకు నిదర్శనం డాక్టర్ జల్లేపల్లి అజయ్ కుమార్ ఘోష్ 15వ వర్ధంతి పటమట ఎన్. ఎస్. ఎం స్కూలు సమీపంలో వీరంకి గోపాలరావు గ్రంథాలయం వద్ద శుక్రవారం సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టి వారి తండ్రి గారి అడుగుజాడల్లో నడుస్తూ డాక్టర్ వృత్తిని చేపట్టి ఆర్టీసీ మెడికల్ ఆఫీసర్ గా పని చేస్తూ పేదవారికి మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ఉచిత వైద్య సేవలు అందిస్తూ పేదవారిలోనూ తాను పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల మనసులో కూడా చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని తెలిపారు అనంతరం లంక దుర్గారావు మాట్లాడుతూ అజయ్ కుమార్ ఘోష్ మన నుంచి మరణించి 15 సంవత్సరాలు అయినా వారు అందించిన వైద్య సేవలు ద్వారా ఇప్పటికీ ప్రజల మనసుల్లో చిరంజీవిగా నిలిచిపోయారని వారితో తనకు ఉన్న జ్ఞాపకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీరంకి గోపాలరావు, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కె.ఆర్ ఆంజనేయులు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్, నగర కార్యవర్గ సభ్యులు దోనేపూడి సూరిబాబు, డివిజన్ కార్యదర్శులు బిట్రా ధనరాజు, లంక ప్రసాద్, బంకపల్లి త్రిమూర్తులు, సైదులు, మహిళా సమైక్య నాయకురాలు లంక నాగమణి, 11వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వీరంకి డాంగే కుమారి, మోతుకూరి వెంకటేశ్వరరావు, శీలం భుజేంద్ర లహరి, వై డి రామయ్య, పోనమల కనకారావు మరియు వారి సతీమణి డాక్టర్ స్వర్ణకుమారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని ఘన నివాళి అర్పించారు.

ప్రకాశరావు మృతి

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు, సీపీఎం తోట్లవల్లూరు మండలం కార్యదర్శి శీలం ప్రకాశరావు (50) అనారోగ్యంతో గురువారం సాయంత్రం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన స్వగ్రామమైన కృష్ణాజిల్లాలోని మొవ్వ జే.జే.లోని స్వగృహంలో మృతదేహాన్ని శుక్రవారం గ్రామస్తులు ఆ పార్టీ నాయకులు గ్రామస్తులు విప్లవ జోహార్లు అందజేశారు.

నిఘానేత్రంలో దొండపాడు : ఎస్ఐ

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రూరల్ మండలంలోని దొండపాడులో నిఘానేత్రంలో ఉండేలా అనేక చర్యలు తీసుకున్నట్లు తాలుకా పోలీసు స్టేషన్ ఎస్.ఐ ఎన్.చంటిబాబు తెలిపారు. శుక్రవారం రూరల్ మండలంలోని మల్లాయపాలెం క్రాస్ రోడ్ మోటూరు క్రాస్ రోడ్‌లో ఉన్న సిసి కెమెరాలను ఎస్ఐ చంటిబాబు పరిశీలించారు.

ప్రమాదవశాత్తు బావిలో ఒకరి మృతి



విశాలాంధ్ర-కంచికచర్ల: ప్రమాదవశాత్తు కాలు జరి బావిలో పడిన వ్యక్తి మృతిచెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర గ్రామంలో శుక్రవారం జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన తలమాల సుధీర్ కుమార్ ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. మృతదేహాన్ని అగ్నిమాపక సిబ్బంది వెలికి తీశారు.

ఎమ్మెల్సీ కోడ్ టీడీపీకి వర్తించదా : ఖాదర్‌బాషా

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ టీడీపీ నాయకులకు వర్తించదా అని ఎం సీపీఐ (యు)రాష్ట్ర సహాయకార్య దర్శి ఎస్.కె. ఖాదర్ బాషా ప్రశ్నించారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ నాయకులు ఎండీ ఫతా ఉల్లాహ్‌కు ఓటు లేకపోయినా మంది బలంతో చంద్రబాబు, కేశినేని చిన్ని టీడీపీ జిందాబాద్ అనే నినాదాలు ఇచ్చి పోలింగ్ బూత్ దగ్గర తిరగటం ఎంత వరకు సరైనదని, ఎన్నికకోడ్ వీళ్ళకు వర్తించదా అని ప్రశ్నించారు. ఈ సమావేశం లో జిల్లా కమిటీ సభ్యులు రాచపూడి బాబురావు, ఎస్.కె. నజీర్,వానపల్లి గంగా, సయ్యద్ అజమతుల్ల పాల్గొన్నారు.

విజయా అకాడమీలో సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-చల్లపల్లి : విజయా అకాడమీలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ నిర్వహించగా, విద్యార్థినీ.. విద్యార్థులు పలు అంశాలను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పరిశీలించి వారిని అభినందించారు.

నందిగామలో పట్టపగలే దొంగలు హల్‌చల్

విశాలాంధ్ర-నందిగామ : పట్టపగలు పట్టణ నడిబొడ్డున దొంగలు హల్చల్ చేయటంతో ప్రజలు బెజారు అవుతున్నారు శుక్రవారం పట్టణ పరిధిలోనే నెహ్రూ నగర్ లో నివాసముంటున్న బండారు భోగేశ్వరరావు ఇంట్లో పట్టపగలు దొంగలు హల్చల్ చేశారు ఉదయం 11 గంటలకు తన వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో రెక్కీ నిర్వహించిన దొంగలు ఇనుప రాడ్లతో తలుపులు పగలగొట్టి బంగారు నగలు, నగదు దోచుకెళ్లిన సంఘటన పో ప్రజలు ఆందోళన చెందుతున్నారు విషయం తెలుసుకున్న నందిగామ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి క్లూస్ టీం ద్వారా పరిశీలిస్తున్నారు పట్టణ పరిధిలో భారీ స్థాయిలో సీసీ కెమెరాలు నిఘా ఉన్నా కానీ దొంగలు మాత్రం వారి చేతివాటం చూపెడుతూనే ఉన్నారు గత నెలలో రైతు పేటలోని నివాసాలలో దొంగలు దొంగతనాలకు పాల్పడ్డారు వారిని ఇప్పటివరకు పోలీసులు పట్టుకోకముందే మరో దొంగతనం జరగడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు వరుస దొంగతనాలతో పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలను పోలీసులు ఎలా అదుపు చేస్తారో వేచి చూడాలి.

అభివృద్ధి, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యం ముదావహం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఏపీ శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రూ. 3.22 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాలకు మేలు చేసేదిగా, అభివృద్ధి, సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధికి చేయూతనిచ్చేదిగా ఉందని విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు గద్దం బాల వెంకట రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని పేర్కొనడం ముదావహమన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం విస్మరించిన బడ్జెట్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర బడ్జెట్లో జర్నలిస్టుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన సంప్రదాయం కూటమి ప్రభుత్వం కూడా కొనసాగించిందని చిన్నమధ్య తరహా వార్తాపత్రికల సంఘం (స్మామ్నా) రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. స్మామ్నా విజయవాడ నగర అధ్యక్షుడు ఎం వి సుబ్బారావు, కార్యదర్శి ఎస్ గంగరాజు బడ్జెట్లో జర్నలిస్టులకు తగిన ప్రాధాన్యత లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

నరేగా పనులపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలో నరేగా పథకం ద్వారా నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీ జరుగుతోందని పథకం ఏపీవో అనూరాధ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన పలు పనులను సామాజిక తనిఖీ కార్యకర్తలు, రిసోర్సుపర్సన్లు పరిశీలన చేస్తున్నారని ఆమె వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పనుల పరిశీలన అనంతరం మండలపరిషత్తు కార్యాలయం వద్ద ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో మండలస్థాయి బహిరంగ విచారణ జరుగుతుందని ఆమె వివరించారు.

నేటి నుంచి నూతన మోటార్ వెహికల్ చట్టం

విశాలాంధ్ర-గంపలగూడెం : నూతన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం మార్చి 1వ తేదీ నుంచి నూతన నిబంధన అమలు చేయనున్నట్లు స్థానిక ఎస్సై ఎస్. శ్రీను శుక్రవారం తెలిపారు. లైసెన్సు లేకుండా వాహనం నడిపితే రూ. 1000 జరిమానా, హెల్మెట్ లేకుండా నడిపితే వెయ్యి రూపాయలు జరిమాన,ట్రిపుల్ రైడింగ్ కు వెయ్యి రూపాయలు జరిమాన, ప్రమాదకరమైన డ్రైవింగ్ కు మొదటి నేరానికి 1500 రూపాయలు రెండో నేరానికి 10000 జరిమాన విధించనున్నట్లు ఎస్సై తెలిపారు.

సమగ్ర పోషక యాజమాన్యం పై అవగాహన

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల నందు సమగ్ర పోషక యాజమాన్యం పై సహకార సంఘ ప్రతినిధులకు 15 రోజుల సర్టిఫికెట్ కోర్సు విజయవంతంగా గురువారానికి పూర్తి చేశారని కేవికే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి తెలిపారు. కోర్సు పూర్తిచేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం కేవికే ప్రాంగణంలో సమన్వయ కర్త ఆధ్వర్యం లో కోర్సు ఇన్చార్జి సస్యరక్షణ శాస్త్రవేత్త డా. రేవతి కోర్సు యొక్క ధ్రువ పత్రాలను అందించారు. శాస్త్రవేత్తలు డా. మంజు వాణి, యశ్వంత్ కుమార్, డా. వెంకట లక్ష్మీ, డా కృష్ణవేణి, ప్రాథమిక సహకార సంఘాల అభ్యర్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ టైలర్స్ డే

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అజిత్ సింగ్ నగర్ లో శుక్రవారం ప్రపంచ టైలర్స్ డే వేడుకలు జరిగాయి. 20 సంవత్సరాలు అనుభవం కలిగిన వృత్తిలో నైపుణ్యం ఉన్నవారు టైలర్ గోడవలస వెంకన్నను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవస్థాపక అధ్యక్షుడు వివిన్. కానమర్లపూడి వెంకట సుబ్బారావు, అధ్యక్షుడు కొపూరి వెంకట భాస్కరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్. శ్రీను, మంకాల కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ధరించిన వస్త్రం మనిషి యొక్క హుందాతనాన్ని తెలుపుతుందని ఎంత ఖరీదైన వస్త్రమైన, అందమైన డ్రెస్ గా మారుతుందంటే అది టైలర్స్ ల పుణ్యమే అని తెలిపారు.

గుడివాడలో ఘనంగా టైలర్స్‌డే

విశాలాంధ్ర-గుడివాడ : దర్జీల నేర్పరితనంతో రూపొందించిన వస్త్రాలతోనే వ్యక్తి యొక్క అందచందాలు బయటపడతాయని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం టైలర్స్‌డే వేడుకలను టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక టైలరింగ్ స్ట్రీట్‌లో ఘనంగా నిర్వహించారు. టైలర్స్ జెండాను జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, ఎన్టిఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావులతో కలసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి ఆవిష్కరించారు. తొలుత మిషన్‌ను కనిపెట్టిన విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలనచిత్రరంగంలో మహానటులు రామారావు, అక్కినేని అత్యుత్తమ స్థాయికి ఎదిగారంటే అందుకు కారణం దర్జీలు రూపొందించిన వస్త్రాలేనన్నారు. ఎన్.టి.ఆర్. వస్త్రాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచేవారన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లంకపల్లి లాజర్, కార్యదర్శి జన్ను శ్రీనివాసరావు, ట్రెజరర్ ఎం.మంగరాజు, నాయకులు రసూల్ బేగ్, ఖాదీ స్టోర్స్ అధినేత షయ్యద్ గఫర్, ఎ.సాంబశివరావు, సిహెచ్. జోషి, రిజ్వాన్, ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్ సత్యనారాయణ, వి.నరసింహరావు, ఉమారాణి, ముంజుల, పద్మావతి, కవిత, అన్నపూర్ణ, టిడిపి నాయకులు జగన్‌మోహనరావు, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, గోవాడ శివా, షయ్యద్ జబీన్, సిపియం నాయకులు ఆర్‌సిపి రెడ్డి, దర్జీలు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో చేనేతకు రూ.2 వేల కోట్లు కేటాయించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు రూ.2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మంగళగిరి రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. అనంతరం రాష్ట్ర చేనేత జౌళి కమిషనర్ జి రేఖా రాణిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, అధ్యక్షులు కె శివ దుర్గారావు మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత చేనేత ప్రధాన వృత్తిగా ప్రసిద్ధి చెందిన చేనేత పరిశ్రమ కార్పొరేట్ విధానాల వలన సంక్షోభంలో కూరుకు పోయిందని అన్నారు. దీనివలన చేనేత కార్మికులు ఆకలి సావులు ఆత్మహత్యలకు భలే పోతున్నారని అన్నారు.

200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం జీవో ఎంతవరకు విడుదల చేయాలని అన్నారు. 30% రిబేటు సంవత్సరం మొత్తం కొనసాగించాలని, నేతన్న నేస్తం మగ్గం నేస్తున్న ప్రతి చేనేత కార్మికుడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బోగస్ చేనేత సహకార సంఘాలను రద్దు చేయాలని, పనిచేస్తున్న సహకార సంఘాలను ప్రోత్సహించాలని కోరారు. సహకార సంఘాల అప్పులు రద్దు చేయాలని, చేనేత కార్మికులకు వెల్ఫేర్ ఫండ్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చేనేతపై జీఎస్టి పూర్తిగా రద్దు చేయాలని కోరారు. సహకార సంఘాలకు చెల్లించాల్సిన యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ రిబేట్ బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి రామారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కే వెంకటేశ్వరరావు, ఏ వీరభద్రం, డి శ్రీలక్ష్మి, కే లక్ష్మి, మురుగుడు సత్యనారాయణ, కే మల్లికార్జునరావు, డి సత్యనారాయణ, జె శివ భవన్నారాయణ, ఎస్ నరసింహారావు, సిహెచ్ సీతా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ అమలుకు కేటాయింపులేవి?: భిక్షమయ్య

విశాలాంధ్ర-కంచికచర్ల: 2023 జులై నుండి అమలు చేయవలసిన 12వ పీఆర్సీ ఇప్పటికే 20 నెలలు ఆలస్యమైనా ఈరోజు ప్రవేశ పెట్టిన బడ్జెట్లో పీఆర్సీ, ఐ.ఆర్ అమలు కొరకు నిధుల కేటాయింపులపై స్పష్టత ఇవ్వలేదని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వేములభిక్షమయ్య తెలిపారు. సిపిఎస్/ జీపిఎస్ కన్నా మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీపై బడ్జెట్లో ఎటువంటి ప్రకటన లేదన్నారు. అలాగే పాఠశాల విద్యకు గత సంవత్సరం 10.15% నిధులు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్లో 9.86% మాత్రమే నిధులు కేటాయించారన్నారు. ఆర్థిక మంత్రి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ జీవిత కాలానికి ప్రణాళిక వేస్తే ప్రజలకు విద్య నేర్పండి అని చైనీయుల సామెతను ఉటంకించారని, విద్యారంగంలో రాష్ట్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ దానికి తగినన్ని నిధులు బడ్జెట్లో కేటాయించ లేదన్నారు.ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తామని చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింపచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్నారు.

గ్రామీణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషిచేసిన కొమ్మారెడ్డి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- సముద్రతీర గ్రామీణ ప్రాంతంలోని చిన్నారులకు విద్యను బోధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యారంగాన్ని నిలిపిన మహోన్నతవ్యక్తి దివంగతులు కొమ్మారెడ్డి వెంకటేశ్వరరావు అని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ ఆవరణలు శుక్రవారం కొమ్మారెడ్డి పాఠశాల వ్యవస్థాపకులు కొమ్మారెడ్డి వెంకటేశ్వరరావు ఐదవ వర్ధంతిని పురస్కరించుకుని వారి తనయుడు కొమ్మారెడ్డి కిషోర్ దంపతులు ఫాదర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వెంకటేశ్వరరావు చిత్రపటం వద్ద ఘననివాళులర్పించారు.

గుంటూరుకు బ్యాలెట్ బాక్సులు : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నం నోబుల్ కళాశాలలో ఏర్పాటుచేసిన రిసెప్షన్, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, రెవెన్యూ డివిజనల్ పరిధిలో ఏర్పాటుచేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ లకు పటిష్ట బందోబస్తుతో పోలింగ్ కేంద్రాల నుండి బ్యాలెట్ బాక్సులను తరలిస్తున్నామన్నారు. బ్యాలెట్ బాక్స్ లకు వేసిన సీళ్లను నిశితంగా పరిశీలించి తాత్కాలిక స్ట్రాంగ్ రూములో భద్రపరచడం జరుగుతుందన్నారు. ప్రత్యేక ఎస్కార్ట్ తో గుంటూరులో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రమైన ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలకు తరలించడం జరుగుతుందన్నారు. మార్చి మూడో తేదీన అక్కడ ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు పరిశీలనలో కలెక్టర్ తో పాటు మచిలీపట్నం ఆర్డిఓ కే. స్వాతి ఉన్నారు.

'సుజనా' సేవలు అభినందనీయం : కృష్ణకుమారి

విశాలాంధ్ర నందిగామ:- సుజన ఫౌండేషన్ మహిళా సాధికారిక ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అన్నారు శుక్రవారం స్థానిక సుజనా ఫౌండేషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళ సాధికారిక ద్వారా శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ పంపిణీ చేయు కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ పై శిక్షణ వయోపరిమితికి సంబంధం లేకుండా టైలరింగ్ నందు అనుభవం కలిగిన ఇన్స్ట్రక్టర్ శిక్షణ ఇప్పించి 20 శాతం థియరీ మరియు 80 శాతం ప్రాక్టికల్స్ ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికీ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత కు అన్ని విధాలుగా ముందుకు వెళుతుందని నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య నేతృత్వంలో నందిగామలో మహిళల శిక్షణ తరగతులకు పెద్ద పీటలు వేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సృజన ఫౌండేషన్ సీఈవో వీరమాచినేని కిరణ్, కోఆర్డినేటర్ కొంగర దుర్గాప్రసాద్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఉదయ్ కిరణ్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేతో భూవివాదాల కట్టడి : కుమార్

విశాలాంధ్ర-పెనమలూరు : రీసర్వేతో భూవివాదాల కట్టడి చేయవచ్చని సర్వే పైలట్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ డి ఎల్ బి యల్ కుమార్ అన్నారు. ప్రభుత్వం ఆదేశాలతో మండలంలో చేపడుతున్న గ్రామ రీ సర్వే పైలట్ ప్రాజెక్టు పరిశీలన కొరకు సర్వే కమీషనర్ కార్యాలయపు డిప్యూటీ డైరెక్టర్ డి ఎల్ బి యల్ కుమార్ శనివారం మండలము పెద్ద పులిపాక గ్రామము లో పర్యటించారు. ఈ సందర్భంగా జరుగుతున్న రీ.సర్వే జరుగు విధానాన్ని క్షేత్ర స్థాయి లో పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, డిప్యూటీ ఇనస్పెక్టర్ ఆఫ్ సర్వే, ఉయ్యూరు, మండల సర్వేయర్ శివరామకృష్ణ, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పెదపూడిలో దర్జీల దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెదపూడి లో కూచిపూడి-పెదపూడి టైలర్స్.యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారందర్జీల దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సీనియర్ టైలర్స్ శ్రావణి, ఎం లావణ్య లను యూనియన్ సభ్యులు శాలువా కప్పి పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు తాతా వీరబాబు, తోట సాంబయ్య, కోశాధికారి కాటూరి శ్రీకాంత్, సభ్యులు పువ్వుల బాలాజీ, కొడాలి రవి,కామిశెట్టిసురేష్, చిగురుపల్లి ఏడుకొండలు, చెరుకు రాజు, వెంకటేశ్వరరావు, ఈశ్వర్ లేడీస్ టైలర్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ అంకెల గారడి బడ్జెట్ : కైలే అనీల్

విశాలాంధ్ర-పామర్రు : కూటమి ప్రభుత్వం శుక్రవారంశాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందిస్తూ ప్రభుత్వాన్ని పామర్రు మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ నిలదీశారు శాసనసభలో ప్రవేశపెట్టిన 3.22 లక్షల కోట్ల బడ్జెట్ అంతా కేవలం అంకెల గారడీ మాత్రమేనని ఆయనకూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలకు అగ్రతాంబూలం అని కూటమి సర్కార్ చెబుతున్నప్పటికీ, బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం అనేక సంక్షేమ పథకాల ప్రస్తావన లేకపోవడం మరోసారి పేదప్రజలను కూటమి ప్రభుత్వం ఏ విధంగా మోసం చేసిందో తేట తెల్లడవుతోందన్నారు.

క్రమశిక్షణతో మెలుగుతూ ఉన్నతులుగా ఎదగాలి

విశాలాంధ్ర-కూచిపూడి : చదువుతో పాటు తమ అభివృద్ధికి తగినట్లుగా ఉండే నైపుణ్యాలను అలవర్చుకొంటేవిజయాలను సునాయాసంగా సాధించవచ్చని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కెరీర్ గైడెన్స్ చీఫ్ మహమ్మద్ రియాజ్ భాషా(విజయవాడ) పేర్కొన్నారు. మొవ్వమండలంలోని కూచిపూడి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన కెరీర్ గైడెన్స్ శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు తాళ్లూరి మోహన్ కుమార్, మానవతా సంస్థ చైర్మన్ పిట్టు(శ్రీనివాసరావు, డైరెక్టర్స్ కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, పాగోలురమేష్ బాబు, సభ్యులు ఆలీ అబ్బాస్, తాళ్లూరి కృష్ణమోహన్, ప్రధానోపాధ్యాయులు జీవి సత్య ప్రసాద్(కూచిపూడి), పి.బి.శ్రీనివాసరావు(పెదసనగల్లు ఇన్చార్జి) సిహెచ్ ఎస్ కే బి సుబ్రమణ్యం (భట్ల పెనుమర్రు) తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టైలర్ దినోత్సవం

విశాలాంధ్ర-నందిగామ : నిరుద్యోగులు, గృహిణులకు ఉపాధి కల్పించే వృత్తి టైలరింగ్ వృత్తి అని నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అన్నారు ప్రపంచ టైలరింగ్ దినోత్సవ సందర్భంగా ఆమె టైలర్లు లకు శుభాకాంక్షలు తెలియజేశారు నందిగామ లోని గోపాల్ ఫంక్షన్ హాల్ నందు టైలరింగ్ అసోసియేషన్ తరపున నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవినేని వెంకటరమణ ప్రభుత్వ హాస్పటల్ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ మహిళ అధ్యక్షులు, గుడివాడ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు నూకానమ్మ,పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, టైలర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో నేషనల్ సైన్స్ డే

విశాలాంధ్ర-విజయవాడ: నేషనల్ సైన్స్ డే వేడుకలను శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఘనంగా నిర్వహించింది. శుక్రవారం మారుతీనగర్ స్కూల్ ఆవరణలో విద్యార్థులు సిద్ధం చేసిన విజ్ఞానానికి సంబంధించిన వివిధ మోడల్స్‌ను ప్రదర్శించారు. విద్యార్థులు స్వయంగా రూపొందించిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకునే విధంగా తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ చైతన్య గ్రూప్ ఈజీయం మురళీకృష్ణ మాట్లాడుతూ చైతన్య విద్యాసంస్థలు ఇటువంటి ఎన్నో కార్యక్రమంలు నిర్వహించి విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీస్తుందన్నారు. విద్యార్థులకు ప్రాజెక్టుల ఫలితాలను అందించేందుకు ఎస్ఆర్ఆర్ కాలేజీ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ డిపార్ట్‌మెంట్ లెక్చరర్లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహించారు.

కన్నుల పండువగా రథోత్సవం

విశాలాంధ్ర-కృత్తివెన్ను : మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి, శ్రీ రామ సత్యనారాయణ స్వామి వారి దేవాలయం వద్ద రథోత్సవం కార్యక్రమం కనుల పండగ సాగింది. మహాశివరాత్రి ఉత్సవాల్లో మూడవ రోజైన శుక్రవారం భక్తులు శివనామ స్మరణతో రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ మేనేజర్ సింగనపల్లి శ్రీనివాసరావు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. గత మూడు రోజులుగా స్వామివారి ప్రాంగణంలో భక్తులకు ఉచిత అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. మొదటిరోజు కళ్యాణం, రెండవ రోజు తెప్పోత్సవం, మూడవరోజు రథోత్సవంతో స్వామివారి మహా శివరాత్రి ఉత్సవాలు ముగిశాయి. పెడన సిఐ పర్యవేక్షణలో స్థానిక ఎస్సై ఏ పైడిబాబు తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మార్చి 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు అన్ని వయసు గల ఆవులు గేదెలకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించి వ్యాధులను నిర్మూలిద్దామని అదే విధంగా 4 నెలల నుండి 8 నెలల వయసున్న పెయ్య దూడలకు మాత్రమే బ్రూ సెల్లోసిస్ టీకాలు రైతులు తమ పశువుల దూడలకు వేయించాలని పెదపారుపూడి పశు వైద్యులు డాక్టర్ జయంత్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. మండలంలోని రైతులు పశుపోషకులు ఈ అవకాశమును సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు.

విజ్ఞాన శాస్త్రం నూతన మార్గాలను సృష్టిస్తోంది

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన శాస్త్రం మన జీవితాన్ని ప్రతి మూలలో ప్రభావితం చేస్తోందని, వైద్యం నుంచి సమాచార సాంకేతికత వరకు, జీవన శైలిలో నుంచి అంతరిక్ష పరిశోధనల వరకు శాస్త్రం నూతన మార్గాలను సృష్టిస్తోందని హైదరాబాద్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ లోని న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ మెటీరియల్స్ టెస్టింగ్ గ్రూప్ హెడ్, సైంటిస్ట్-ఎఫ్ కె.సోమశేఖర్ రెడ్డి అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సంబరాలను శుక్రవారం

ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 'సైన్స్ ఇన్ 21 ఫస్ట్ సెంచరీ : రీడిఫైనింగ్ ద హారిజన్స్ ఆఫ్ ఫ్యూచర్' అనే ఇతివృత్తంతో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 21వ శతాబ్దం శాస్త్ర సాంకేతికతల విప్లవంతో కొత్త రూపాన్ని సంతరించుకుందన్నారు. చంద్రయాన్, మార్స్ మిషన్, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వంటి ప్రయోగాలతో మానవ జాతి కొత్త ప్రపంచాలను అన్వేషిస్తోందన్నారు. జెనోమిక్స్, రోబోటిక్ సర్జరీ, కృత్రిమ అవయవాలు, వాక్సిన్లు, నూతన మందులు వంటి అభివృద్ధిలో మనిషి జీవన కాలం పెరుగుతోందని వెల్లడించారు. 5జీ, ఏఐ, ఐవోటీ, బిగ్ డేటా వంటి ఆధునిక సాంకేతిక తల ద్వారా ప్రపంచం మరింత కనెక్ట్ అయిందని చెప్పారు. అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు, మెమెంటోలు అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : పాడి రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.సరోజా దేవి అన్నారు. ఈ సందర్భంగా వినుకొండలోని పశు వైద్య శిబిరంలో ఆమె మాట్లాడుతూ జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండల పశుసంవర్ధశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 నుంచి 30వ తేదీ వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తారని అన్నారు. ఈ వ్యాధి నివారణకు పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమని, వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గిపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చన్నారు. వినుకొండ, శావల్యాపురం నూజెండ్ల మండలాల పాడిరైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'సుమేధ' లో సైన్స్ కార్నివాల్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీ సుమేధ హైస్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన "సైన్స్ కార్నివాల్" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖరరెడ్డి , చైర్ పర్సన్ మల్లేశ్వరి సైన్స్ కార్నివాల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్నివాల్ లోని ప్రతి సైన్స్ ఎక్సిబిషన్ ను సందర్శించి, ఆ ఎగ్జిబిట్స్ ఎలా తయారు చేసారు, మానవ మనుగడకు ఉపయోగాలు ఏమిటి అని విద్యార్థులను అడిగి వారిలో విజ్ఞానాన్ని పెంపొందించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సివి రామన్ సమాజానికి అందించిన భౌతిక శాస్త్రపరమైన విజ్ఞాన సేవలు ఎనలేనివి అని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతకు ఎగ్జిబిషన్లు దోహదం

విశాలాంధ్ర-తుళ్లూరు : విద్యార్థుల్లో సృజనాత్మకతకు సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదపడతాయని కెవిఆర్ జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్, పాత కరెన్సీ ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. సీవీ రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్, సైన్స్ ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు, పాత కరెన్సీ సేకరించిన విశ్రాంత ఉపాధ్యాయులు మామిళ్ల కృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్సుపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: సైన్సు పట్ల ఆసక్తిని పెంచుకోవాలని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ రెడ్డి విద్యార్థులను కోరారు. శుక్రవారం పాఠశాలలో సైన్సు డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేంద్ర, డీన్ చెన్నకేశవరావు, సీ బ్యాచ్ ఇన్చార్జి కనకయ్య, ప్రైమరీ ఇన్చార్జి బందారు మౌనిక తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో 'జాతీయ విజ్ఞాన దినోత్సవం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా స్థానిక బుర్రిపాలెం రోడ్డు శ్రీచైతన్య పాఠశాల నందు చిన్నారులు వివిధ రకాల నమూనాలను శుక్రవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్ఐ అప్పాజీ మాట్లాడుతూ ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త సర్ చంద్రశేఖర వెంకట రామన్ ఫిబ్రవరి 28, 1928లో ప్రోటాన్ల పరిక్షేపణ దృగ్విషయాన్ని కనుగొన్నారని, ఆ కనుగొన్న దానిని 'రామన్ ఎఫెక్ట్' అని పిలుస్తున్నట్లు తెలిపారు. 1930లో ఆయనకు 'నోబెల్ బహుమతి' ఇచ్చి సత్కరించిన సందర్భంగా మనం జాతీయ విజ్ఞాన దినోత్సవం' జరుపుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం తెనాలి శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతిరావు విద్యార్థులతో ప్రదర్శించిన నమూనాలను పరిశీలించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ప్రిన్సిపల్ లక్ష్మీపతి మాట్లాడుతూ ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం కోసం ప్రధాని మోదీ వికసిత్ భారత్ అనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, అకడమిక్ కో-ఆర్డినేటర్ గోపీ చంద్, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మతోన్మాదం నివారణకు 'సైన్స్ ఉద్యమం' అవసరం: వల్లంరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో కులతత్వం, మతతత్వం పెరుగుతున్న నేటి పరిస్థితులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ప్రజాసైన్స్ ఉద్యమం ఎంతగానో అవసరమని జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్‌లో 1988 జాతీయ సైన్స్ ఉద్యమం ఫిబ్రవరి 28న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పడిందని, వ్యవస్థాపక అధ్యక్షులుగా ప్రముఖ సైంటిస్ట్, ఎన్‌జిఆర్ఐ డైరెక్టర్ వినోద్ గౌర్ ప్రధాన కార్యదర్శిగా వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డితో ప్రారంభమై బహుముఖ కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. శుక్రవారం గుంటూరులోని జనచైతన్య వేదిక ప్రాంగణంలో 'జనవిజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం', 'జాతీయ సైన్స్ దినోత్సవం' వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలలో శాస్త్రీయ భావజాలాన్ని పెంపొందించిందని, సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి 1990వ దశాబ్దంలో ఆంధ్రప్రదేశ్‌లో 17 శాతం అక్షరాస్యత పెరగటానికి నాయకత్వం వహించిందని స్పష్టం చేశారు. మద్యపాన వ్యతిరేక ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించి 1994లో సంపూర్ణ మద్య నిషేధ అమలుకు కృషి చేసిందని, స్వర్గీయ ఎన్టీ రామారావు మద్య నిషేధాన్ని 16 నెలల పాటు అమలు చేయడం వలన పేద వర్గాల ప్రజల ఆదాయాలు పెరిగాయని, కేరళను ఆదర్శంగా తీసుకొని సంపూర్ణ అక్షరాస్యత సాధన కోసం నాటి కేంద్ర విద్యా శాఖ కార్యదర్శి అనిల్ బోర్డియా నేతృత్వంలో ఏర్పడిన భారత జ్ఞానవిజ్ఞాన సమితిలో ఆంధ్రప్రదేశ్‌లో జనవిజ్ఞాన వేదిక భాగస్వామ్యమై ఆంధ్రప్రదేశ్‌లోని 23 జిల్లాల్లో వేలాదిమంది స్వచ్ఛంద కార్యకర్తలు, వందలాది మంది ప్రజా కళాకారులతో కృషి చేసి దాదాపు కోటి మంది నిరక్షరాస్యులకు అక్షర వెలుగును అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 95523 00009 నంబర్ ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రారంభించిందని, ప్రజలు కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకుండా, వారి అవసరాలకు అనుగుణంగా సేవలు ఇంటి దగ్గర నుంచి అందించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆస్తి, ఖాళీ స్థల, నీటి మీటర్ల పన్ను విధింపు, చెల్లింపు, వివాహ నమోదు, డ్రైనేజ్ కనెక్షన్, నూతన ట్రేడ్ లైసెన్స్ ధరఖాస్తు, ఫీజుల చెల్లింపు వడ్డీ 32 మున్సిపల్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు పంపించేందుకు ఈ వాట్సాప్ అకౌంట్ నుంచే అధికారిక సమాచార మెసేజ్‌లు పంపిస్తుందని, ఉదాహరణకు వర్షాలు, వరదలు, విద్యుత్ మరమ్మతులు, ఎమర్జెన్సీ, హెల్త్, పర్యాటకం, వ్యవసాయం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి సమాచారాన్ని అందిసారన్నారు. ప్రజలు తమ వినతుల్ని, ఫిర్యాదుల్ని ఈ వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ చేసిన వెంటనే ఓ లింక్ వస్తుందని, అందులో పేరు, మొబైల్ నంబర్, అడ్రస్ నమోదు చేసి, వినతి, సమస్య ఏంటో టైప్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ తర్వాత వారికి ఒక రిఫరెన్స్ నంబరు పంపిస్తారని, దాని ద్వారా ప్రజలు తమ వినతికి సంబంధించిన స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవచ్చని తెలిపారు. కనుక నగర ప్రజలు ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా అందేలా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వాట్సాప్ గవర్నెన్స్‌ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సైన్స్‌లో ప్రతిభ కనబరచాలి: ఎంఈఓ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పొన్నూరు పట్టణంలో శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం జరిగింది. ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పాల్గొని విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ పరికరాలను పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి విజ్ఞానాభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఏజీఎం డా. నూతలపాటి అంజయ్య, రీజనల్ ఇన్చార్జి అప్పాజీ విద్యార్థులను అభినందించారు. పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నెహ్రూనికేతన్‌లో సైన్స్ ఎక్స్‌పో

విశాలాంధ్ర-తెనాలి : మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ విదాసరి పర్యవేక్షణలో శుక్రవారం సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. అడవులను పరిరక్షించుకోవడం, నీటిని సంరక్షించుకోవడం, అగ్నిపర్వతాల నమూనా, వ్యోమగాముల చిత్రపటాలు, సౌరకుటుంబం నమూనా, చెట్లను కాపాడుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ఇత్యాది అంశాలను ప్రదర్శించారు. కొందరు బాలబాలికలు అనేకమంది శాస్త్రవేత్తల చిత్రపటాలను ప్రదర్శించి, వారు కనుగొన్న వస్తువుల వివరాలు, అవి నేడు మనకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయనే విషయాలను సవివరంగా తెలియజేశారు. ఆ తరువాత చిన్నారులు పాఠశాల నుండి ర్యాలీగా బయలుదేరి సైన్స్‌కు సంబంధించిన నినాదాలు చేస్తూ, చార్టులను ప్రదర్శిస్తూ, వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలి, ధరిత్రిని కాపాడాలి, నీటిని పరిరక్షించాలి, సైన్స్‌పట్ల అవగాహన పెంచుకోవాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీల సంక్షేమానికి పెద్దపీట

విశాలాంధ్ర-మాచర్ల : అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎస్సీలకు 20వేల కోట్లకు పైగా కేటాయించేలా సీఎం చంద్రబాబు, కూటమి నేతల కృషి అభినందనీయమని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. శుక్రవారం కుమార్ విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎస్సీలకు ఒక్క రూపాయి కూడా జగన్మోహన్ రెడ్డి కేటాయించకపోగా, దళితులను దారుణంగా అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేటాయించిన బడ్జెట్ ద్వారా ఎస్సీ కుటుంబాలలో ఎస్సీ కార్పొరేషన్ అందించే లోన్లు ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఎస్సీలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందటానికి కారణమైన కూటమి నేతలకు రాష్ట్రంలో ఉన్న దళితులందరి తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. దళితుల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అలేటి జయరాజు, లూర్దురాజు, అనిల్, రమేష్ పాల్గొన్నారు.

ఆకతాయికి దేహశుద్ధి

విశాలాంధ్ర-తాడేపల్లి: అర్ధరాత్రి ఇంట్లోకి దూకి వచ్చిన ఓ ఆకతాయికి స్థానికులు దేహశుద్ధి చేసి తాడేపల్లి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి ఉండవల్లి దేవుడు మన్యం సమీపంలో జరిగింది. ఆటల పేరుతో పగలు రాత్రి తేడా లేకుండా ఇక్కడ కొంతమంది యువకులు జులాయి గా వ్యవహరిస్తున్నారని స్థానికంగా నివాసం ఉంటున్న వారు ఆరోపిస్తున్నారు. అపరిచిత వ్యక్తులు ఇళ్లల్లోకి రావడంతో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

మండలంలో జేసీ పర్యటన

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో గోగులపాడు, విప్పర్లపల్లి గ్రామాలలో శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరె పర్యటించారు. ఆయా గ్రామాలలో జరుగుతున్న రీ సర్వే పనులను పరిశీలించారు. రీ-సర్వే పనులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను గురించి అడిగి తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో రీ-సర్వే పనులను ఫీల్డ్ లెవల్ లో బ్లూ ప్రింట్ ప్రకారం నడుచు కోవాలని అన్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, సర్వే సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విప్పర్లపల్లి అగ్రహారం లో ఇనాం భూములు పై సమీక్షించారు. వాటిలో ఆక్రమణకు గురైన వాటి వివరములు తమకు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.నిర్మల, ఆర్ఐ కోటేశ్వర రావు, విఆర్ఓలు, రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణలో సైన్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-మాచర్ల: అగ్రగామి దేశాలకు ధీటుగా భారత దేశం ప్రత్యేక గుర్తింపుకు శాస్త్రవేత్తల కృషి వెలకట్టలేనిది నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి అన్నారు. సైన్స్ డే ను పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవంగా జరుపుకోవటం జరుగుతుందన్నారు. అప్పటి నుండి మన దేశానికి ప్రత్యేక గుర్తింపును సంతరించుకుందన్నారు. జాతీయ స్థాయిలో సైన్స్ స్ఫూర్తిని చాటాడమే నేషనల్ సైన్స్ డే లక్ష్యాల అన్నారు. అనంతరం పాఠశాల చిన్నారులు తయారు చేసిన పలు రకాల సైన్స్ ప్రాజెక్టులను క్షుణ్ణంగా పరిశీలించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏజీయం లక్ష్మణ్ రెడ్డి, కోఆర్డినేటర్ భద్రారెడ్డి, ఆంజనేయులు, ఉదయలక్ష్మి, సునీత, శివ కిరణ్ రాజు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ : నియోజకవర్గ స్ఫూర్తి టైలర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 42వ వార్షికోత్సవ మహాసభ ఏనుగుపాలెం రోడ్డు లోని మార్కెట్ యార్డు నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా దర్జీ పతాక ఆవిష్కరణను సీనియర్ దర్జీ సీతారామయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కుట్టు మిషన్ కనుగొన్న శాస్త్రవేత్త ఇలియాస్ హావే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టైలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ గోవిందరాజులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షులు కొనిజేటి నాగ శ్రీను రాయల్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోయపాటి రామాంజనేయులు, టిడిపి పట్టణ అధ్యక్షులు పఠాన్ అయూబ్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టైలర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు వాటిని పరిష్కరించే విధంగా తీసుకోవలసిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు బాండ్ టైలర్ ఈ ఎండి హుస్సేన్, ఉపాధ్యక్షులు ఎస్కే రబ్బాని మోనో టైలర్, సంయుక్త కార్యదర్శి సయ్యద్ జిలాని, కోశాధికారి టి నారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కారుపల్లి ఆంజనేయులు, కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ ఖాసిం సాహెబ్, గద్దల వందనం, టైలర్స్ పెద్దలు మోతాదు సైదా, షేక్ బాబు, బత్తుల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులపై డీఈ వేధింపులు మానుకోవాలి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర - వినుకొండ : మున్సిపాల్టీలో ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రేవిళ్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత మూడు నెలల క్రితం మున్సిపాల్టీకి డి.ఈ గా వచ్చిన విష్ణుమూర్తి విధులకు వచ్చిన రెండు నెలల నుండి ఇంజనీరింగ్ కార్మికులను మానసికంగా వేధిస్తూ క్షోభకు గురి చేస్తున్నాడు. అదేమని ప్రశ్నిస్తే ఇతను నన్ను అడిగే అంతటి వాడా అని వ్యక్తిగత కక్షతో జీతాలు ఇవ్వకుండా కార్మికులను వేధిస్తున్నాడు. మేము ఏ తప్పు చేయలేదు కదా మా డ్యూటీ మేము సక్రమంగానే చేసుకుంటున్నాం అని అడిగిన ప్రతి కార్మికుడిని మిమ్మల్ని విధుల నుండి తొలగిస్తానని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. డి.ఈ వేధింపులు ఆపకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఏఐటీయూసీ నాయకులు బూదాల హెచ్చరించారు. ధర్నా జరుగుతున్న సంగతి తెలుసుకొని ధర్నా దగ్గరకు వచ్చిన కమిషనర్ సుభాష్ చంద్రబోస్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని, అలాగే పెండింగ్‌లో ఉన్న జీతాలు కూడా చెల్లిస్తామని కమిషనర్, చైర్పర్సన్ సతీమణి షకీలా కూడా హామీ ఇవ్వడంతో నిరసన విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగూర్ వలి, స్వామి,మురుగుల నాగరాజు, చిన్న గాలెయ్య,లక్ష్మణ్, జ్యోతి, మల్లీశ్వరి, సంపెంగుల అబ్రహాం రాజు, పచ్చిగొర్ల ఏసు, సాయిబాబు, రాచపూడి ఏసుపాదం, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో టైలర్స్ డే

విశాలాంధ్ర-మాచర్ల: మనిషి దర్జాగా ఉండటానికి కారణం దర్జీనే నని రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి అన్నారు. టైలర్స్ డే ను పురస్కరించుకొని పట్టణంలోని మెడికల్ క్లబ్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ రాను రాను రెడీమేడ్ కు ప్రాధాన్యత పెరిగి దర్జీలకు ఆదరణ తగ్గిందన్నారు. దర్జీ వృత్తిని వదులుకోలేక కొనసాగుతున్న దర్జీలకు కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. టైలరింగ్ రంగంలో వస్తున్న వివిధ నైపుణ్యాలను మరింతగా అధ్యయనం చేసి అభివృద్ధి చెందాలని వక్తలందరూ ఆకాంక్షించారు. దర్జీలకు ప్రభుత్వాలు ప్రత్యేక రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. అనంతరం కాకునూరి వెంకటేశ్వర్లు, న్యూ గోల్డెన్ టైలర్ వేల్పుల దానియేలు, గోపి టైలర్స్ చల్లా గోపిరెడ్డి, శివనాగిశెట్టి, లక్ష్మీ సాత్విక లేడీస్ టైలర్ బొట్ల సుజాతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అన్నపురెడ్డి లక్ష్మి, కొండవీటి రామకోటయ్య, పఠాన్ నాగుల్ మీరా, పటాన్ నాగూర్ వలి, పఠాన్ బుడే సాహెబ్, నిమ్మగడ్డ సురేఖ, అన్నపురెడ్డి లక్ష్మి, కొండవీటి రామకోటయ్య, సత్య ప్రసాద్, గోనుగుంట్ల రామ్మూర్తి, చెరుకూరి నరసింహారావు, ఇక్కుర్తి శంకర్, కోనేరు శంకర్, మారేపల్లి లక్ష్మీనారాయణ, ఎస్.బి ఐ శర్మ, కాశి, ఎలమంద, కర్నాటి వాసు, పోలూరి శ్రీనివాసరావు, గుండా నాగేశ్వరరావు, యనమదల వెంకట్రామయ్య, మర్రి వెంకట్ నారాయణ, ఆంజనేయ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే

విశాలాంధ్ర-పొన్నూరు : స్థానిక శ్రీ తోటమ్మ తల్లి గుడి వద్ద గల లక్ష్మీ డిజైనర్స్ షాపు వద్ద టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా మానవుడు అందముగా కనిపిస్తున్నాడంటే టైలర్ కుట్టే బట్టలను బట్టి అతని శరీరానికి అందమైన వస్త్రా ధరణి ముఖ్యమని, ఆ వస్త్రాదరణ టైలర్ కుట్టే బట్టలను బట్టి ఉంటుందని ఆ టైలర్ కుట్టే కుట్టు యంత్రమును ఎలియాస్ హూవే అనే మహనుభావుడు తయారు చేసి ప్రపంచానికి పరిచయం చేశాడని, దాని పేటెంట్ హక్కు ద్వారా ప్రపంచంలోని అన్ని దేశాలకు కుట్టు మిషన్‌ను పరిచయం చేశాడని పొన్నూరు టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షురాలు బండారు ఉమామహేశ్వరి అన్నారు. స్థానిక తోటమ్మ తల్లి గుడి వద్ద గల లక్ష్మీ డిజైనర్స్ బిల్డింగ్ వద్ద టైలరింగ్ వర్కర్స్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉమా మహేశ్వరి మాట్లాడుతూ టైలర్‌లో జీవనోపాధి అయిన కుట్టు మిషన్‌తో జీవిస్తున్న ప్రతి ఒక్క టైలర్ ఈరోజున ఎలియాస్ హూవేను స్మరించుకుంటారని అన్నారు. అధ్యక్షత వహించిన మాకాని సుధాకర్ మాట్లాడుతూ టైలర్ల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునివ్వాలని, పేద టైలర్‌లకు వయసుతో నిమిత్తం లేకుండా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభకు ముందు టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షురాలు బండారు ఉమా మహేశ్వరి టైలరింగ్ వర్కర్స్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. సభలో పలువురు టైలర్లు ఉమామహేశ్వరిని దుశ్శాలువా పూలదండలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. 50 మందికిపైగా హాజరైన ఈ సభలో అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు, ఎస్.కె సుభాని, కరిముల్లా, రియాజ్, వెంకట్రావు, వహీద్, మల్లికార్జునరావు స్వామి, రవి పాల్గొన్నారు.

వరికపూడి సెల ప్రాజెక్టుకు బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడాన్ని ఎంపీ బాధ్యత వహించాలి

ప్రజా సంఘాలు డిమాండ్

విశాలాంధ్ర - వినుకొండ : ఎన్ఎస్‌పి కాలనీలో శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమంలో గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్, పిడిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, పౌర హక్కుల సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ వినుకొండ పేరయ్య, పల్నాడు రైతు సంఘం నాయకులు కోలా నవజ్యోతి, ఎంసీపీఐయు మహిళా సంఘం నాయకురాలు గాదే కుమారి, ఆర్‌టిఐ జిల్లా అధ్యక్షుడు కుమార్ తదితరులు శుక్రవారం జరిగిన రాష్ట్ర బడ్జెట్లో వరికపూడి సెల ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం, దాని కోసం వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాటవరసకు కూడా మాట్లాడకపోవడం విచారకరం అన్నారు. ఎన్నికలకు ముందు వరికపూడి సెల ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఒకరు, మరొకరు రాజకీయ సన్యాసం తీసుకుంటామని ప్రకటించడం, నేటి బడ్జెట్ సందర్భంగా మౌనం దాల్చడం ప్రజా సంఘాలు తీవ్రంగా నిరసిస్తూ, ఈ నాయకులు నైతిక బాధ్యత వహించాలని, బొల్లాపల్లి ఎగువ పల్నాడు ప్రజలకి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పిడిఎమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కే. శ్రీనివాసరావు, వై. వెంకటేశ్వరరావు, పౌర హక్కుల సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ చిన్న పాల్గొన్నారు.

నిర్మల స్కూల్ విద్యార్థికి బహుమతి

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక నిర్మల స్కూల్‌లో మూడవ తరగతి చదువుతున్న షేక్ మహరూఫ్ నదీమ్ అనే విద్యార్థికి నేషనల్ డిఫెన్స్ కరాటే - ది ఛాంపియన్ షిప్ వారు చిలకలూరిపేటలో శుక్రవారం నిర్వహించిన కాంపిటీషన్‌లో ద్వితీయ బహుమతి సాధించారు. అందుకు తల్లిదండ్రులు మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రిన్సిపాల్ సిస్టర్ బెనెడిక్టే, విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కరాటే విద్యను అభ్యసించాలి, వారిలో ఆత్మవిశ్వాసం, మనోబలం పెంపొందించవచ్చని అన్నారు. అలానే మంచి ఆరోగ్యం ఆత్మరక్షణలో మెలుకువలు నేర్చుకోవచ్చు అన్నారు. కరాటే మాస్టర్ షేక్ కాజా మొహిద్దీన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

బైండింగ్ యూనియన్ కార్మికుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగర బైండింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జీవీ హనుమంతరావు వర్క్‌షాప్‌లో పనిచేస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న బైండింగ్ యూనియన్ కార్మికుడు శ్యాంసన్‌కు బైండింగ్ యూనియన్ నుంచి రూ.7 వేలు ఆర్థిక సహాయం శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, యూనియన్ అధ్యక్షులు తోక శ్రీనివాసరావు(బాబు), నాయకులు వై.శీను, నరేష్, ఉదయ్, లక్ష్మీనారాయణ, వర్కర్ గిరి తదితరులు ఈ సహాయాన్ని అందజేసిన వారిలో ఉన్నారు.

ముస్లింలకు అండగా టీడీపీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అల్పసంఖ్యాక వర్గాలు(మైనారిటీల) కోసం బడ్జెట్‌లో రూ.5434 కోట్లు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మైనారిటీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫారూక్, రాష్ట్ర మైనారిటీ సలహాదారులు ఎంఏ షరీఫ్‌కు టీడీపీ మైనారిటీ సెల్ సెక్రెటరీ మహమ్మద్ ఖలీలుద్దీన్ ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు. ఇది జనరంజకమైన బడ్జెట్ అని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని అన్నారు. రంజాన్ మాసంలో నమాజ్ కోసం మసీదులలో అవసరమైనా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేయటం ఎంతో సంతోషదాయకమని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు.

రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా బడ్జెట్: విష్ణు నాయక్

విశాలాంధ్ర - వినుకొండ : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని ట్రైబల్ రైట్స్ ఫోరమ్ (టిఆర్ఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, మూడవ విష్ణు నాయక్, కొడవతు మస్తాన్ నాయక్ తెలిపారు. వినుకొండ లోని టిఆర్ఎఫ్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం 2025-2026 ఆర్థిక సంవత్సరానికి మొత్తం బడ్జెట్ రూ. 3,22,359 కోట్లు కేటాయిస్తే, గిరిజన సంక్షేమానికి ఎన్నడూ లేని విధంగా గిరిజన సంక్షేమ శాఖకు 8,159 కోట్లు కేటాయించడం గిరిజన ప్రజలు హర్షించదగ్గ విషయమని, ఇది కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, ఈ బడ్జెట్ రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా ఉందని విష్ణు నాయక్ తెలిపారు. గిరిజన సంక్షేమానికి మంచి బడ్జెట్ కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ప్రభుత్వ చీఫ్ విప్ జీ.వి. ఆంజనేయులు కి గిరిజన తరపున ధన్యవాదాలు తెలిపారు.

ప్రైవేట్ కంపెనీ లీజు రద్దు చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వెహికల్ ఫిట్‌నెస్ ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పడాన్ని గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) వ్యతిరేకిస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు మంగా శ్రీనివాసరావు అన్నారు. గుంటూరు ఆర్టీఓ కార్యాలయంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అధికారుల ద్వారానే వెహికల్ ఫిట్‌నెస్ చెక్ చేసేవారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పడం వలన అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రైవేట్ కంపెనీ లీజుని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లాలో ఉన్న ఆటో డ్రైవర్లు, వర్కర్లు ఆర్టీఓ కార్యాలయాన్ని స్తంభింపచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు కూరాకుల రాంప్రసాద్, నాయకులు గఫార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాల్లో ప్రజ్వరిల్లిన భారత కాంతిపుంజం 'సీవీ రామన్'

విశాలాంధ్ర-రెంటచింతల : విజ్ఞాన రంగంలోని భౌతిక శాస్త్రంలో మెరిసి నోబెల్ బహుమతి అందుకున్న సర్ సివి రామన్ ప్రపంచ దేశాల్లో ప్రజ్వరిల్లిన భారత కాంతిపుంజం అని ఉత్తమ ఉపాధ్యాయుని, భారత మహిళా శిరోమణి అవార్డు గ్రహీత ఎం చిన్నమ్మ పేర్కొన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఫాతిమా విద్యానికేతన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తలమానికమైన పరిశోధనలతో విజ్ఞాన రంగంలో శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మేధావి సర్ సివి రామన్ చిరస్మరణీయులన్నారు. భౌతిక శాస్త్రంలో రామన్ చేసిన విశేష కృషికి నోబెల్ బహుమతి పొందిన ఘనతతో తొలి ఆసియావాసిగా చరిత్ర సృష్టించారన్నారు. భౌతిక శాస్త్రంలో రామన్ అపార సేవలకు గుర్తింపుగా ఆయన గౌరవార్థం సైన్స్ డేను నిర్వహించుకుంటూ స్మరించుకోవడం గర్వకారణమన్నారు. దేశ అభివృద్ధిలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని, రామన్ స్ఫూర్తి, ప్రేరణతో విద్యార్థులు సైన్స్ రంగం పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. పాఠశాల డైరెక్టర్ ఫాతిమా మర్రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు వై. స్టెఫీస్టార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని, టెండర్లు పిలిచి నెలలు దాటుతున్న పనులు ప్రారంభం కాలేదని, కౌన్సిలర్లు చెప్పిన ప్రజా సమస్యలను కూడా పరిష్కరించరా అంటూ పలువురు వైసీపీ కౌన్సిలర్లు అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో సాధారణ సమావేశం జరిగింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. 25వ వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య మాట్లాడుతూ పినపాడు పార్కులో ఎన్నికల కోడ్ రాకముందు ప్రారంభించిన పనులు ఎందుకు ఆపేశారని, పని ఎంతో అత్యవసరమని చెప్పినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న జాప్యం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని ఆరోపించారు. సకాలంలో బిల్లులు రూపొందించడం లేదనే ఆరోపణ ఉన్నట్లు చెప్పారు. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులతో పలుమార్లు సమీక్ష జరిపామని, 67 ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసిందని చెప్పారు. కొద్దిరోజుల్లో ఇంజనీరింగ్ విభాగంలో పూర్తి మార్పులు తెస్తామని హామీ ఇచ్చారు. 22వ వార్డు కౌన్సిలర్ షేక్ దుబాయ్‌బాబు మాట్లాడుతూ కబేళా వంతెన వద్ద ఉన్న పడమర కాలువకు ఫెన్సింగ్ లేకపోవడం వలన అనేక మంది దానిలో పడి ప్రమాదాలకు గురవుతున్నారని, ఫెన్సింగ్ ఏర్పాటుకు మున్సిపాలిటీ నిధులు మంజూరు చేసినా నేటికి పనులు ప్రారంభం కాలేదని అన్నారు. 13వ వార్డు వైఎస్సార్ సిపి కౌన్సిలర్ కుర్రా సుజాత మాట్లాడుతూ చినరావూరుతోట గేటు వద్ద వర్షాకాలంలో నీరు నిలిచిపోతుందని అక్కడ రోడ్డు ఏర్పాటు చేయాలని గతంలో కోరినా సగం రోడ్డు మాత్రమే వేశారని, దీనివలన ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కమిషనర్ 10 లక్షల రూపాయలు మాత్రమే రోడ్డుకు కేటాయించడం వలన సగం రోడ్డు వేయడం జరిగిందని ఇన్‌చార్జ్ ఎం.ఈ. ఆకుల శ్రీనివాస్ తెలిపారు. మిగిలిన రోడ్డు వేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 4, 26వ వార్డులలో కల్వర్టు నిర్మాణాలకు టెండర్లు పిలిచినా నేటికి పనులు ప్రారంభించలేదని కౌన్సిలర్లు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, షేక్ ఇస్మాయేల్‌లు తెలిపారు. పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 17వ వార్డు టిడిపి కౌన్సిలర్ అన్నం పిన్నారావు మాట్లాడుతూ తెనాలి పట్టణంలో రక్షిత మంచినీటి పథకం చాలా అస్తవ్యస్తంగా ఉందని కుళాయి కనెక్షన్లు ఉన్న కొందరికి నీరు రావడంలేదని తెలిపారు. పూర్తిగా ప్రక్షాళన చేయాలని కోరారు. కౌన్సిలర్లు తెలియజేసిన అంశాలు అన్నింటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ బండి శేషన్న హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అజెండాలోని అయిదు అంశాలను చదివి ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగమణి, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో పేదలకు కార్పొరేట్ తరహా వైద్యం: పెమ్మసాని

విశాలాంధ్ర-మంగళగిరి : ఎయిమ్స్ హాస్పిటల్‌లో పేదలకు కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలోని ఎయిమ్స్ ఆసుపత్రిని శుక్రవారం సందర్శించి ఎయిమ్స్ అభివృద్ధిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలను, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ విభజిత ఆంధ్ర ప్రదేశ్ తర్వాత ఎయిమ్స్ వంటి కేంద్ర ప్రభుత్వ వైద్యశాలను 150 ఎకరాల్లో మంగళగిరిలో చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయించారని అన్నారు. ఎయిమ్స్‌కు కావలసిన విద్యుత్ సరఫరా, మంచినీటి సరఫరా గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అందించలేకపోయిందని తెలిపారు. 10 ఎకరాల అదనపు స్థలంతో పాటు విద్యుత్, నీటి సరఫరా టీడీపీ ప్రభుత్వం అందించిందని, 95 శాతం పైగా రోగులు ఎయిమ్స్ సేవలు, సౌకర్యాలతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం 960 బెడ్స్ కావలసి ఉండగా కేవలం 600 మాత్రమే అందుబాటులో ఉన్నాయని, అలాగే ఐసీయూలో 96 బెడ్స్ కావలసి ఉండగా 20 మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. 2.73 లక్షలకు పైగా రోగులు ఇక్కడ సేవలు పొందుతున్నారని చెప్పారు. మరింత ఎక్కువ మంది రోగులకు సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి చెప్పారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రెండు బస్సులను ఆసుపత్రికి అందించబోతున్నామని, ఎన్నికల కోడ్ ముగియగానే ఆ రెండు బస్సులు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. బయట నుంచి వచ్చిన వారికి అంబులెన్స్ సర్వీస్ అధికంగా వసూలు చేయడంపై చర్యలు తీసుకుంటామని, చార్జీలు కంటే ఎక్కువ వసూలు చేయకూడదని సూచిక బోర్డు ఏర్పాటు చేస్తామని అన్నారు.

పోలీస్ స్టేషన్లను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-మంగళగిరి : శాంతిభద్రతలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. మంగళగిరి, మంగళగిరి రూరల్, తాడేపల్లి పోలీస్ స్టేషన్లను శుక్రవారం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళగిరి పట్టణ, రూరల్ స్టేషన్‌లో అడిషనల్ ఎస్పీ రవికుమార్‌తో పాటు పరిశీలన చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన కథనాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ సతీష్ పర్యటన ప్రాధాన్యత చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మంగళగిరి పట్టణ, రూరల్, తాడేపల్లి పరిధిలో శాంతిభద్రతలపై పర్యవేక్షించి కేసులు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. శాంతిభద్రతలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదగా ప్రవర్తించాలని పోలీసుల పట్ల గౌరవం పెరిగేలా ప్రవర్తించాలన్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు, ప్రధాన కూడళ్లలో ఉన్న సీసీ కెమెరాలను కూడా బలోపేతం చేసుకోవాలని సూచించారు. డీఎస్పీ మురళీకృష్ణ, తాడేపల్లి, మంగళగిరి, రూరల్ పట్టణ సీఐ వై .శ్రీనివాసరావు, డి.వినోద్ కుమార్, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, B JYOTHI YELAVARTHIPATI (Old Name), D/o. Yalavarthipati Adinarayana, Resident of Door No.93-2-47, 1st Lane, AT Agraharam, Guntur, Guntur District - 522004, Andhra Pradesh. I have changed my name as YALAVARTHIPATI JYOTHI (New Name) D/o. Yalavarthipati Adinarayana. Hereafter my name is known as YALAVARTHIPATI JYOTHI (New Name) D/o. Yalavarthipati Adinarayana.

CHANGE OF NAME

I, YALAVARTHIPATI N LAKSHMI D/o. Yalavarthipati Anarayana (Old Name), Resident of Door No.93-2-47, 1st Lane, AT Agraharam, Guntur, Guntur District - 522004, Andhra Pradesh. I have changed my name as YALAVARTHIPATI NAGALAKSHMI D/o. Yalavarthipati Adinarayana (New Name). Hereafter my name is known as YALAVARTHIPATI NAGALAKSHMI D/o. Yalavarthipati Adinarayana (New Name).

డాక్యుమెంట్లు పోయినవి

గుంటూరు జిల్లా, గుంటూరు అర్బన్, డోర్ నెం.5-6-15/1, కొబాల్దిపేట కాపురస్తులు షేక్ అబ్దుల్ రహీం, తండ్రి: మౌలాలి అను నేను ది.22-02-2025న గుంటూరు బస్టాండ్ నుండి ఆటోలో ప్రయాణించి పట్టాభిపురం చేరి, ఆటోలో దిగుచుండగా నా యొక్క ఎరుపు రంగు బ్యాగ్ మిస్ అయినది. సదరు బ్యాగ్‌నందు విజయవాడ, గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం.7168/2007 ఒరిజినల్ ప్రతులు కలవు. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినచో ఈ క్రింద తెలుపబడిన చిరునామాకు లేదా ఫోన్ నెంబర్‌కి తెలియజేయగలరు.

ఇట్లు: షేక్ అబ్దుల్ రహీం
డోర్ నెం.5-60-15/1, 5వ లైన్, కొబాల్దిపేట, గుంటూరు అర్బన్,
సెల్: 98481 47034

బడ్జెట్‌లో ఇరిగేషన్‌కు ఎంతో ప్రాధాన్యత కల్పించారు: మంత్రి

విశాలాంధ్ర-మంగళగిరి : జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా మంగళగిరి పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి అనంతరం మీడియాతో మాట్లాడుతున్న జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఇరిగేషన్‌కు నాడు ఎన్టీఆర్ ఎంత ప్రాధాన్యత ఇచ్చారో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేసేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆంధ్రప్రదేశ్‌లో కరువు రహితంగా ఉండాలనే సదుద్దేశ్యంతో బడ్జెట్‌లో అధిక నిధులను ఇచ్చారని, ఖచ్చితంగా పోలవరం 2027 డిసెంబర్‌కు ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం షెడ్యూల్ ప్రకారం డయాఫ్రాం వాల్ పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి చేసి ఇటు ఉత్తరాంధ్రకు ఇటు రాయలసీమకు తీసుకుని వస్తామని తెలియజేశారు. రాయలసీమకు లైఫ్‌లైన్ లాంటి హంద్రీనీవా ప్రాజెక్టుకు 4వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయింపు చేయటం జరిగిందని, రాయలసీమను రత్నాల సీమ చేయటమే తమ ప్రభుత్వం ధ్యేయం అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన జిల్లా అయిన ప్రకాశం జిల్లాలో ఫ్లోరైడ్ నీటిని కాకుండా త్రాగు నీరు అందించేందుకు వెలిగొండ పూర్తి చేస్తామని, చింతలపూడి గతంలో వైసీపీ ప్రభుత్వంలో తప్పిదంతో నిలిచిపోయిందని, వాటిని పూర్తి చేసేందుకు కృషి చేయటం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు సుజలస్రవంతి లాంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, అన్ని వైపుల నదుల అనుసంధానం చేసి దేశానికే ఒక తలమానికంగా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నమని, చంద్రబాబు పోలవరం టూ బనకచర్ల విజనరి 2047 ఏదైతే ఉందో దాన్ని నిర్దేశిత సమయం పెట్టుకుని ఈ ప్రాజెక్టులపై పని చేస్తున్నామని తెలిపారు.

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా, గుంటూరు సిటీ కాపురస్తులైన 1)బొర్రా వెంకటరావు, 2)మద్దిపూడి మంజు వాణి, 3)కందుల రామకృష్ణ వారి వద్ద నుండి సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.. నా క్లయింట్లు అయిన 1)బొర్రా వెంకటరావు, 2)మద్దిపూడి మంజు వాణి, 3)కందుల రామకృష్ణ ముగ్గురు కలిసి డోర్ నెం.3-30-15/4, రాజేంద్రనగర్, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా నందు "IKYA INFRA" అను పేరుతో ఒక ఫరంను ఏర్పాటుచేసి భాగస్వామ్యంతో వ్యాపారం నిర్వహించుకొను నిమిత్తం ది.17-01-2022వ తేదిన వారు ముగ్గురు కలిసి ఒక పార్ట్నర్ షిప్ దస్తావేజు వ్రాయించుకుని దానిని ది.నెం.17/2022గా గుంటూరు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం నందు రిజిష్టరు చేయించుకొనియున్నారు. అదేవిధంగా "IKYA INFRA" తరపున Managing Partner గా బొర్రా వెంకటరావు గారు వ్యవహరించే విధంగా వారు ఏర్పాటుచేసుకొని ఇప్పటి వరకు దిగ్విజయంగా వారందరూ కలిసి వ్యాపారం నిర్వహించుకొనుచున్నారు. పైన పేర్కొన్న నాక్లయింట్లకి వయస్సు పైబడి ఉండటం వలన, ఆరోగ్య రీత్యా, మరికొన్ని కారణాల వల్ల వ్యాపార కార్యకలాపాలు సరిగ్గా నిర్వహించలేకపోవుట కారణంగా పై తెలిపిన పార్ట్నర్ షిప్ దస్తావేజు రద్దు పరుచుకునేందుకు అందరూ కలిసి నిర్ణయించుకోవడమైనది. భవిష్యత్తులో "IKYA INFRA" అను పేరుతో ఏవిధమైన వ్యాపార కార్యకలాపాలు నిర్వహించబోమని ఈ ప్రకటన ద్వారా యావన్మంది ప్రజానీకానికి తెలియపరచడమైనది.

దామచర్ల శ్రీనివాసరావు, అడ్వకేట్,
గుంటూరు. సెల్ : 8297230112

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. No. 33 / 2022

బిట్వీన్ :
దేవండ్ల ధనలక్ష్మీ ...పిటీషనర్
వర్సెస్
1) సొప్పరి@చొప్పర@సొప్పూరి నాగేంద్రం, W/o. నన్నెసాని రాజేష్, R/o. బ్రహ్మన్న కాలనీ & అదర్స్ ...రెస్పాండెంట్లు

టు:
ఆర్-1:సొప్పరి@చొప్పర@సొప్పూరి నాగేంద్రం, W/o. నన్నెసాని రాజేష్, R/o. బ్రహ్మన్న కాలనీ, R/o. బ్రహ్మన్న కాలనీ.
ఆర్-2:నన్నెసాని రాజేష్, S/o.కత్తయ్య, ఆర్.1 & ఆర్.2 R/o. డోర్.నెం.1-138, గురజాల పోస్ట్ & మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబర్ పిటీషన్‌ను పిటీషనర్ మీపై పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ నందు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు గ్రామములోనే వుండి తీసుకొనక కాలయాపన చేయు చున్నందున శ్రీ కోర్టువారు పత్రికా ప్రకటన ద్వారా నోటీసులను ఆర్డర్ వేసియున్నారు. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గాని లేక ప్లీడరు ద్వారా కాని వచ్చి మీకున్న ఆక్షేపణలను తెలుపుకొన గలరు. లేనిచో మీపై పిటీషను ఏకపక్షముగా తీర్మానించెదరు.
వాయిదా తేది: 07-03-2025

బాపిరెడ్డి నాగిరెడ్డి, దార్ల కిరణ్ దాస్,
పిటీషనర్ తరపు న్యాయవాదులు, గురజాల

స్ట్రాంగ్ రూమ్‌ల సీల్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజక వర్గ శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు ఏసీ కళాశాలలోని రిసెప్షన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచి సీల్ చేసే ప్రక్రియను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్కే ఖాజావలితో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఏసీ కళాశాలలో కౌంటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు.

స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసేలా రాష్ట్ర బడ్జెట్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసే లాగా రాష్ట్ర బడ్జెట్ ఉన్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ పేద, మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉన్నదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రైతులు, మహిళలను ఆర్థికంగా పైకి తీసుకొని వచ్చేలా బడ్జెట్ కేటాయింపులు చేశారన్నారు. బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు కేటాయించారని, చేనేత, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్‌కు రూ.450 కోట్లు కేటాయించారని, ఆదరణ పథకం ఎన్డీయే కూటమి ప్రభుత్వం పునరుద్దరించటం బీసీలకు ఆపన్న హస్తం అందించటమేనని, దీనికి బీసీల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

దారిలో నిర్మించే అక్రమ కట్టడం నిలిపివేయాలని కాలనీవాసులు ధర్నా

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలో సాయి బృందావనం అపార్ట్మెంట్ పడమర దిక్కున వున్న ఇందిరమ్మ కాలనీకి వెళ్ళే దారిలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని ఆ కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఇందిరమ్మ కాలనీవాసులు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని అక్కడ ధర్నా చేపట్టారు. అక్రమ కట్టడం ఆపాలని, కాలనీకి దారి చూపించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేశారు.అక్రమ కట్టడం ఆపి,కాలనీవాసులు, ఇతరులకు ఉపయోగపడే ఆయొక్క ప్రభుత్వ స్థలంలో బస్ షెల్టర్ నిర్మాణం జరుపుకొనుటకు అనుమతించాలని తహశీల్దార్ ను కోరారు.అనంతరం కాలనీవాసులు అక్రమ నిర్మాణం ఆపి,బస్ షెల్టర్ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని తహశీల్దార్ కార్యాలయంలో అర్జీ అందజేశారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు రుద్రాల రవి, పులిబండ్ల నరసింహారావు,భీమా అంజి,సూరె కృష్ణ, బాలమస్తానయ్య,కేశవపట్నం రామాంజనేయులు, చిట్టిప్రోలు అమరేశ్వరావు, పురం చెన్నకేశవరావు, కనకారావు తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర సాధనకు బలమైన పునాది రాష్ట్ర బడ్జెట్

చీఫ్ విప్ జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు బలమైన పునాదిగా రాష్ట్ర బడ్జెట్ నిలిచిందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం, దానికి పరిష్కారాలు చూపగల ముఖ్యమంత్రి చంద్రబాబు సామర్థ్యాలకు ఇది నిదర్శనంగా నిలిచిందన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూ.3,22,359 కోట్లతో రూపొందించిన బడ్జెట్‌లో అన్ని రంగాలు, వర్గాల వారికి అండగా నిలిచే ప్రయత్నం చేశారని హర్షం వ్యక్తం చేశారు. ఒకవైపు అప్పులు, వడ్డీలకే రూ. 60వేలకోట్లు కట్టాల్సి వస్తున్న తరుణంలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం కోసం రూ.75వేల కోట్ల వరకు కేటాయింపులు చేయడం ఆయావర్గాల సంక్షేమంపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి ఉదాహరణగా పేర్కొన్నారాయన. అన్నమాట ప్రకారం తల్లికి వందనం అమలుకు రూ. 9వేల 407 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ. 6వేల 30కోట్లు ఇవ్వడాన్ని సూపర్ సిక్స్ పథకాల అమల్లో తిరుగులేని ముందడుగుగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ పెన్షన్లకు రూ.27వేల 518కోట్లు కేటాయించడ ద్వారా వృద్ధులు, దివ్యాంగులు సహ లబ్ధిదారులందరికీ భరోసా నిలిచారన్నారు. పోలవరానికి రూ.6వేల 705కోట్లు, అమరావతికి రూ.6వేల కోట్లు కేటాయించడం ద్వారా వాటి పూర్తిపై విశ్వాసం కలిగించారన్నారు. విద్యారంగానికి దాదాపు రూ.40వేల కోట్ల కేటాయింపులతో రాష్ట్ర భవితకు పెద్దపీట వేయడం ఎంతో సంతోషకరమైన విషయంగా పేర్కొన్నారు. 73 వరకు కేంద్ర ప్రాయోజిత పథకాలను తిరిగి ఉపయోగించుకోవాలని నిర్ణయించడం మంచి పరిణామం. తద్వారా కేంద్రం నుంచి భారీగా నిధులు వచ్చే అవకాశం ఉంటుంది. వ్యవసాయం నుంచి వైద్యారోగ్యం వరకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

పాఠశాలలో సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మానవ మనుగడలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధి, పురోగమనం వైద్య విద్య విధానంలో అనేక ఆవిష్కరణలు వల్ల మానవ జీవన ప్రమాణాలు పెంపు సాధ్యమైందని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కె.సుధ చెప్పారు. సైన్స్ దినోత్సవంను శుక్రవారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలోనే శాస్త్రీయంగా పరిశీలించి పరిశోధించి తెలుసుకోమని తెలిపారు. 3, 4, 5 తరగతుల విద్యార్థులు వారు తయారు చేసిన సైన్స్ మోడల్స్ ప్రదర్శన చేసి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, ఏ.నీలిమ, ఎన్.అంజమ్మ పాల్గొన్నారు. పట్టణంలోని భాష్యం పాఠశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సైన్స్ ఉపయోగాల గురించి ఉపాధ్యాయులు వివరించారు. పాఠశాలలో రామ్ చరిత్, సుమసరయులు ప్రదర్శించిన గుండె పనిచేసే విధానం, సౌరవ్యవస్థలకు బహుమతులు అందజేశారు. మండలంలోని పసుమర్రు మద్ది కామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ పసుమర్రులో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. సైన్స్ ప్రాముఖ్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.హనుమంత రావు తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు అనేక వర్కింగ్ మోడల్స్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎకెఎండీ యాసిన్, డి.పద్మావతి, కె.కోటేశ్వరరావు, డి.ఏసన్న నాయక్, చెన్నుపాటి సాంబశివరావు, పూర్వ విద్యార్థుల సంఘం నాయకుడు గద్దె హరిబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-నరసరావుపేట: ఇంటర్ విద్యార్థులకు ఫీజులతో సంబంధం లేకుండా వెంటనే హాల్ టికెట్లు అందజేయాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులు శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ఏవో కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా పలనాడు జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో కొన్ని ఇంటర్మీడియట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాయన్నారు. శనివారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షల ప్రారంభమవుతున్నాయని, హాల్ టికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. దాసరి హేమంత్, ఎం హర్ష, షేక్ యాసిన్ తదితర నాయకులు ఉన్నారు.

విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన మంత్రి

విశాలాంధ్ర-మంగళగిరి : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్ స్మార్ట్ సిటీ డ్యాం డైజెస్టివ్ సిస్టం, హైడ్రో ఎలక్ట్రిసిటీ, బయోగ్యాస్ ప్లాంట్ యానిమల్ హాబిటేషన్స్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ చూసి విద్యార్థుల ప్రతిభను ఆయన అభినందించారు. ఈ రకమైన ప్రాక్టికల్ నాలెడ్జితో ఎంతో పురోగతి సాధిస్తారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను, పిల్లల తల్లిదండ్రులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ కేవీ ఫ్రాన్సిస్, ప్రిన్సిపాల్ కె.సభన ఫ్రాన్సిస్, వైస్ ప్రిన్సిపాల్ షేక్ రజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర సాంకేతిక విజ్ఞానం మానవ మనుగడకు దోహదం

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : శాస్త్ర సాంకేతిక విజ్ఞానం మానవ మనుగడకు దోహదపడుతుందని చిల్డ్రన్ సైన్స్ క్లబ్ ఆఫ్ ఇండియా కార్యదర్శి జి.శాంతమూర్తి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా అంకిరెడ్డిపాలెం జడ్పీహెచ్ ఎస్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన క్లబ్ కార్యదర్శి జి.శాంతమూర్తి, హైస్కూల్ హెచ్ఎం సరోజినిలు సైన్స్ ప్రాజెక్టు, మోడల్స్‌తో కూడిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. పాఠశాల హెచ్ఎం సరోజిని మాట్లాడుతూ జల, శబ్ద, వాయు కాలుష్య నివారణకు అడవులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నేడు అడవులు కనుమరుగైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు విజయకుమారి ప్రసంగించారు. వల్లీరాజు, చంద్ర మౌళి, ధర్మరాజు, విజయకుమారి, షాలిని, శ్రీనివాస్, అరుణ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తారక్ ప్రసాద్ సేవలు చిరస్మరణీయం

పదవీ విరమణ సభలో వక్తలు

తారకప్రసాద్ దంపతులను అభినందిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ జ్యోతి, వైద్యులు సుబ్బారెడ్డి, పద్మ

విశాలాంధ్ర-విజయవాడ: కార్మికరాజ్య బీమా (ఈఎస్ఐ) గుణదల ఆసుపత్రి ఆర్ఎంఓ, సివిల్ సర్జన్ డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్ శుక్రవారం పదవీ విరమణ చేశారు. సుదీర్ఘకాలం ఈఎస్ఐ ఆసుపత్రిలో ఆయన వివిధ హోదాలలో పనిచేశారు. రోగులకు, ఆసుపత్రి అభివృద్ధికి తారక ప్రసాద్ సేవలు చిరస్మరణీయమని ఈఎస్ఐ గుణదల ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన పదవీవిరమణ సభలో వక్తలు కొనియాడారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ, సివిల్ సర్జన్, అనెస్థటిస్ట్‌గా తారక ప్రసాద్ వేలాదిమంది సర్జరీలకు ఎనస్థీషియా సేవలు అందించారన్నారు. లే సెక్రటరీ ఇన్‌చార్జిగా చాలా కాలం సేవలు అందించారని, సివిల్ సర్జన్, ఆర్ఎంఓగా పనిచేస్తూ హాస్పటల్ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. రాజమండ్రిలోని ఈఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా కూడా తారకప్రసాద్ పనిచేశారు. వైద్యునిగా సేవలు అందిస్తూనే తన తండ్రి కీ.శే ఉప్పులేటి ప్రసాదరావు ఆశయాలకు అనుగుణంగా పేద, అట్టడుగు, దళిత వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషిచేశారని డాక్టర్ జ్యోతి ప్రశంసించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, ఏపీ ఐఎంఎస్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఇండియన్ సొసైటీ ఆఫ్ లోజిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షునిగా, ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్థీషియా లోజిస్ట్స్ రాష్ట్ర అకడమిక్ చైర్మన్‌గా పనిచేశారు. ఎస్సీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా చాలా కాలం పనిచేశారు. ప్రస్తుతం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ శాఖ సంయుక్త కార్య దర్శిగా పనిచేస్తున్నారు. పదవీ విరమణ సందర్భంగా ఈఎస్ఐ గుణదల ఆసుపత్రి వైద్యులు జాన్సన్, పద్మ, వర్మ, సుబ్బారెడ్డి, ఎస్ఎంసీ ప్రిన్సిపాల్ డా॥ అశోక్ కుమార్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా॥ ఏవీ రావు, సిమ్స్ ప్రిన్సిపాల్ డా॥ ఎంవీ భీమేశ్వర్, వినయ్, మూర్తి, కేవీ శ్రీనివాస్, దుర్గాప్రసాద్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మోదుమూడి మురళీకృష్ణ, ఆసుపత్రి ఇతర వైద్యులు, నర్సులు, సిబ్బంది డాక్టర్ తారకప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. విశ్రాంత జీవితం సుఖమయంగా సాగాలనీ, మరింతగా ప్రజాసేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆకాంక్షించారు.

సైన్స్ పై విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రపంచంలో సైన్స్ పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిందని ,ప్రతి విద్యార్థి సైన్స్ పై ఆశక్తిని పెంచుకుని ప్రపంచ శ్రేయస్సుకు దోహదపడాలని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు .దేశం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞులు ,నోబుల్ బహుమతి గ్రహీత సివి రామన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ ఆవరణంలో సైన్స్ ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులతో విద్యార్థులు కలిసి సివి రామన్ చిత్రపటం వద్ద అంజలిఘటించి జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ విద్యార్థులకు వివరిస్తూ సైన్స్ అనేది కోవిడ్ లాంటి మహమ్మారినుండి వాక్సిన్ రూపంలో ప్రపంచాన్ని కాపాడిందన్నారు. ప్రపంచంలోని అనేక సమస్యలకు సైన్స్ సమాధానం చూపించిందన్నారు .విద్య, వైద్య, వ్యవసాయం, అంతరిక్షం, సాంకేతిక మొదలైన అనేక రంగాలలో అభివృద్ధికి సైన్స్ దోహదపడుతుందన్నారు .ప్రతి విద్యార్థి సైన్స్ పై ఆశక్తిని పెంచుకునే విధంగా కృషిచేస్తే భవిష్యత్తులో ప్రపంచ శాస్త్రవేత్తలుగా రాణించగలరన్నారు. ప్రతి ఫిబ్రవరి నెలను సైన్స్ నెలగా పరిగణంలోకి తీసుకుని నెల మొత్తం విద్యార్థులూ పాఠశాల అసెంబ్లీ లో వివిధ శాస్త్రవేత్తలు ,వారి పరిశోధనల గురించి వివరించడం జరుగుతుందన్నారు .ఈ నెల అంత విద్యార్థులు తయారు చేసిన సుమారు 600 లకు పైగా వివిధ సైన్స్ వర్కింగ్ మోడల్స్ ను పాఠశాల అవరణలో సైన్స్ డే రోజున నిర్వహించిన సైన్స్ ఎక్స్పో లో ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారన్నారు . సైన్స్ పై నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కిషోర్ బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శోభ ,ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు ,వ్యాయామ ఉపాధ్యాయులు కందుల శ్రీనివాసరావు ,ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు ,విద్యార్థిని ,విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెడనలో సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-పెడన: శాస్త్ర విజ్ఞానం ఎంతో అవసరమని నిత్యజీవితంలో ప్రతి విషయము సైన్స్ తో ముడిపడి ఉందని పెడన మండల విద్యాశాఖ అధికారి వైవి హరినాథ్ పేర్కొన్నారు. ఈ మేరకు జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని విశ్వభారతి హై స్కూల్ నందు శుక్రవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ నోబెల్ బహుమతి గ్రహీత,సర్ సి. వి. రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు ప్రదర్శించిన 60 ఎగ్జిబిట్స్ లలో లైట్ హౌస్, అగ్నిపర్వతం, పిన్ హోల్ కెమెరా, కెరిడియోస్కోప్, పవర్ ప్లాంట్, త్రాగునీరు శుద్ధి చేయు విధానం, అయోధ్య రామ మందిరం, ఔషధ మొక్కలు మొదలగు అంశాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వైజ్ఞానిక ప్రదర్శనను విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఆసక్తితో తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనుముకొండ. గౌరీ ప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయుల ఎస్ రాంబాబు,వి. జె. పార్వతి తదితరులు పాల్గొన్నారు

తిరువూరులో...

పాఠశాల, లక్ష్మీపురంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు కొత్త కొత్త సైన్స్ ప్రయోగాలు విషయాల గురించి తెలుసు కొనడం జరిగింది.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు పలు సైన్స్ ప్రయోగాలను విద్యార్థులు చేసి చూపించారు. నీటితో ఉన్న పేపర్ కప్పును,నీటితో ఉన్న బెలూన్ ను ఎంతసేపు మంట మీద ఉంచినా కాలకపోవడం.ఉప్పు నీటితో మంచి గుడ్డు

తేలడం. అయస్కాంతంతో ఉత్తర దక్షిణ ధృవాలను తెలుసుకోవడం, లిట్మస్ పేపర్తో ఆమ్లు, క్షారాలను గుర్తించడం ప్రయోగాలను విద్యార్థులు స్వయంగా చేసి తోటి విద్యార్థులకు చూపించి అందులోని సైన్స్ సూత్రాన్ని వివరించారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర-తిరువూరు రూరల్: సుంకర చారిటబుల్ ట్రస్ట్ వారిచే శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ నేత్రవైద్యశాల, నిడదవోలు వారి సహకారంతో కాకర్ల గ్రామములో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్గనైజర్స్. సుంకర సూర్య ప్రకాశరావు,సుంకర కృష్ణ మోహన్ రావు మాట్లాడుతూ ఈ శిబిరములో ఆధునిక పరికరములతో నేత్రపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి నిడదవోలు కంటి ఆసుపత్రి నందు అధునాతనమైన ఎ పరికరములతో, అనుభజ్ఞులైన వైద్యులతో అత్యంత ఉన్నత ప్రమాణాలతో కంటి ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని తెలియజేశారు.అవసరమైన వారికి కళ్ళజోళ్ళు ఉచితముగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆపరేషన్ అవసరమైన వారిని శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆసుపత్రి వారి రెండు బస్సుల్లో కంటి ఆపరేషన్ కొరకు వృద్ధులు, స్త్రీ ,పురుషుల, ను నిడదవోలు తీసుకువెళ్ళి కంటిలో అద్దం అమర్చి ఉచితముగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని తెలియజేశారు. సుమారు 200 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

పేద ప్రజల ఆకాంక్ష మేరకు కూటమి బడ్జెట్... ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

విశాలాంధ్ర నందిగామ :- పేద ప్రజల ఆకాంక్ష మేరకు కూటమి ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విడుదల చేసిన బడ్జెట్ పేద ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది గా ఉందని ఆమె అన్నారు శుక్రవారం ఓ ప్రకటన ద్వారా ఆమె మాట్లాడుతూ పేదల ఆశలను అభివృద్ధి వైపు మలిచే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడ్జెట్ ఉందని అన్నారు.

ఘనంగా టైలర్స్ డే....

విశాలాంధ్ర-గంపలగూడెం : దర్జీల దినోత్సవం శుక్రవారం నాడు మండలంలోని తోట మూలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గంపలగూడెం గాంధీ సెంటర్ నుంచి తోట మూల ఆర్ అండ్ బి రింగ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తోట మూల సమీపంలోని మామిడి తోటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ టైలర్లు షేక్. బాబు సాహెబ్, వేల్పుల. వెంకటేశ్వర్లు కు పూలమాలలతో , దుశ్శాల వాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ట్రైలర్ అసోసియేషన్ అధ్యక్షులు రేసోజు. సీతారామ చారి, కార్యదర్శి పటాన్. కరీముల్లా ట్రెజరర్ సవల్ల .రవి, మండలంలోని టైలర్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థులకు నగదు బహుమతులు

విశాలాంధ్ర-చల్లపల్లి : రాష్ట్రస్థాయిలో జరిగిన ఐఎన్ఎస్ఓ ఒలంపియాడ్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ రెండవ లెవల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు నగదు బహుమతులు, పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డి. సురేష్ తెలిపారు. ఐదుగురు విద్యార్థులు నగదు బహుమతులకు, 29 మంది విద్యార్థులు బంగారు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు, 18 మంది మెరిట్ సర్టిఫికెట్లు సాధించారన్నారు. 47 మంది విద్యార్థులు రెండవ లెవల్లోకి ప్రవేశించినట్లు చెప్పారు. విద్యార్థులను రీజనల్ ఇన్చార్జి రాజేష్బాబు, ప్రిన్సిపాల్ సురేష్, టెక్నో కరిక్యులమ్ డీన్ రమ్య, సి బ్యాచ్ ఇన్చార్జి రవికుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్చే సైన్స్, టైలరింగ్ డే

విశాలాంధ్ర-గుడివాడ : ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో విద్యాలయ స్కూల్లో శుక్రవారం సైన్స్ డే, టైలరింగ్ డేలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయ స్కూల్ విద్యార్థులచే సైన్స్ ఫెయిర్ నిర్వహించి, ఉత్తమ ప్రదర్శన చేసిన నితీష్, సాన్విక, సామ్యూల్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు రాధిక, కీరణ్మయి, లోకేష్లను సత్కరించారు. తోలుత టైలరింగ్ స్ట్రీట్లో టైలర్స్ డే వేడుకలు నిర్వహించి యూనియన్ నాయకులు లాజర్, కనకదుర్గ, మోహనరావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వరవెంకటేశ్వరరావు, అధ్యక్షులు కోన రామారావు, సభ్యులు అర్జా ప్రసాద్, లింగం చిట్టిబాబు, పొస్నూరు సత్యన్నారాయణ, బొప్పన కుటుంబరావు, సూర్యనారాయణ, రామారావు, శ్రీధర్, స్కూల్ కరస్పాండెంట్ భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విస్సన్నపేటలో విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. స్థానిక సిద్ధార్థ విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన ఈ ప్రదర్శనల్లో తమ సృజనాత్మకతతో రూపొందించిన పలు వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థుల్లో మానసిక వికాసానికి ఇటువంటి ప్రదర్శనలు దోహదం చేస్తాయని విద్యాసంస్థల చైర్మన్ మేడా మోహనరావు అన్నారు. కార్యక్రమాన్ని ఆయనతోపాటు డైరెక్టర్లు మేడా శ్రీహర్ష, దీప్తి, ప్రిన్సిపల్ రమణకుమార్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించారు.

గుడివాడలో ఏఎన్ఆర్‌కు విడదీయలేని బంధం : సుమంత్

విశాలాంధ్ర-గుడివాడ : దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత అక్కినేని నాగేశ్వరరావుకు గుడివాడతో విడదీయలేని బంధమని సినీ హీరో, ఎఎన్ఆర్ మనుమడు వై.సుమంత్ కొనియాడారు. శుక్రవారం స్థానిక విశ్వభారతి పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎఎన్ఆర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడతో అక్కినేనికి ఎనలేని అనుబంధం ఉందని, ఏఎన్ఆర్ విగ్రహావిష్కరణ లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అక్కినేని కుటుంబ సభ్యులు ఎ.నాగసుశీల, నిర్మాత వై.సుప్రియ, ఎ.సంగీత,ఎ.సాహిత్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, విశ్వ భారతి చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, డైరెక్టర్ ఆర్.మంజుల తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో విజ్ఞానం : తుమ్మల రత్న

విశాలాంధ్ర-గుడివాడ : విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకను బయటకు తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని విశ్వవిజ్ఞాన్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.రాంబాబు. ఉషోదయ పాఠశాల అధినేత తుమ్మల రత్నలు అన్నారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక విశ్వవిజ్ఞాన్ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ అండ్ క్రాఫ్టు ఎక్స్పో ప్రదర్శనలను తిలకించి విద్యార్థుల నుండి వివరాలను రాంబాబు, తుమ్మల రత్నలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన జియో స్టేషనరీ శాటిలైట్, సోలార్ పవర్ వర్టికల్ అండ్ కాంపోజిట్ ఫార్మింగ్, ప్రపంచంలోని ఏడు వింతలు, రెస్పిరేటరీ సిస్టమ్స్, పర్యావరణానికి కావలసిన సూచనలతో కూడిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.భారతీ రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంధన సంరక్షణ, పెట్రోలింగ్ ఉత్పత్తుల పరిరక్షణపై ప్రచార కార్యక్రమాలు

విశాలాంధ్ర- విజయవాడ (లబ్బీపేట): ఇంధన సంరక్షణ, పెట్రోలియం ఉత్పత్తుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గత 15 రోజుల పాటు పలు ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయిల్ ఇండస్ట్రీ రాష్ట్ర స్థాయి సమన్వయ కర్త వి. వేణుమాధవ్ తెలిపారు. భారత ప్రభుత్వ పెట్రోలియం అండ్ సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వార్షిక ప్రధాన ఇంధన సంరక్షణ ప్రచార కార్యక్రమం ఫిబ్రవరి 14 నుండి 28 వరకు నిర్వహించారు. ఈ ప్రచార ముగింపు కార్యక్రమం మురళి ఫార్చ్యూన్ హోటల్లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన సంరక్షణ, ఆవశ్యకత, పెట్రోలియం ఉత్పత్తులను సమర్థవంతమైన వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించటమే లక్ష్యంగా సైక్లోథాన్, వాన్. సిఎన్ ఆటో, కార్ ర్యాలీ, ఎల్పిజి డెలివరి బాయ్ లకు సైక్లోథాన్, వాక్థాన్, సిఎన్జ ఆటో, కార్ ర్యాలీ, ఎల్పిజి డెలివరి బాయ్ లకు శిక్షణా కార్యక్రమం, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం, పరిశ్రమ టెక్నిషియన్లకు వర్క్షాపులు తదితర ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలి పారు. అనంతరం గ్యాస్ ఆధారిత ఇండియా లిమిటెడ్ విజయవాడ డిప్యూటీ జెనరల్ మేనేజర్ కె.ఎస్ తివారీ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచం లోనే అత్యం త వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఒకటని, చమురు వినియోదారులలో కూడా ఒకటని, ఈ చమురు ఉత్పత్తులను సంరక్షించాల్సిన. అవసరం ఉందని ఈ నేపధ్యంలో ఇంధన వనరులను సంరక్షించటంపై ప్రజలలో అవగాహన కల్పించటం ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.పి.సి.ఎల్ డివిజనల్ ఎల్.పి.జి సేల్స్ హెడ్ సి.పి వేణుగోపాల్ కంపెనీ ప్రతినిధులు, డీలర్లు పాల్గొన్నారు.

టైలర్స్ అందరూ ఐకమత్యంతో ఉండాలి



విశాలాంధ్ర-చల్లపల్లి: టైలర్స్ అందరూ ఐకమత్యంతో ఉంటే సమస్యలు పరిష్కరించుకోగలమని, అనుకున్న లక్ష్యాలు సాధించగలమని రామా యార్క్స్ టైలర్స్ అధినేత, యూనియన్ సీనియర్ నాయకులు విన్నకోట వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక రైతుబజారు వద్ద శుక్రవారం టైలర్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. సీనియర్ దర్జీలు విన్నకోట వెంకటేశ్వరరావు, యడ్ల రాము, అంబుల నాగేశ్వరరావులను టైలర్స్ దినోత్సవం సందర్భంగా సన్మానించారు. అధ్యక్షునిగా అమీర్ జాన్ బేగ్, ఉపాధ్యక్షునిగా సయ్యద్ నూర్జహాన్, కార్యదర్శిగా అబ్దుల్ రజాక్, సభ్యులుగా శ్రీలక్ష్మి, ముద్దుకృష్ణ, అబ్దుల్ హుస్సేన్, అంక శ్రీనులను ఎన్నుకున్నారు.

బడ్జెట్‌లో ఆదాయపు పన్ను మార్పులు ప్రయోజనకరమే

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్ర బడ్జెట్ 2025-26లో ఆదాయపు పన్ను చట్టానికి సంబంధించి చేసిన మార్పులు ఎంతో ప్రయోజనకరమని సీఏ నారాయణ కంచంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లో ఉన్న విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో చాంబర్ అధ్యక్షులు గద్దం బాల వెంకట రవికుమార్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను శ్లాబులు, ఏ ఏ శ్లాబుల్లో పన్ను కట్టాలి, ఎంత మేర పన్ను ప్రయోజనం కలుగుతుందో ఆయన వివరించారు. మరో సీఏ లక్ష్మీ కృష్ణజయంత్ ఉప్పులూరి మాట్లాడుతూ ఇన్వాయిస్ మేనేజ్మెంట్ సిస్టం, ఆటో జనరేటివ్, ఈ వేబిల్లులో తప్పులకు వచ్చే పెనాల్టీలు, అప్పీలుకు వెళితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సీఏ నిట్టా రవికిషోర్ మాట్లాడుతూ, రుణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏమేరకు రాయితీలు వస్తాయి తదితర అంశాలను కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ ఈమని దామోదర్, చాంబర్ ప్రతినిధులు కొత్త దుర్గా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నగరంలో జహాపనా షోరూం ప్రారంభం

విశాలాంధ్ర -విజయవాడ (లబ్బీపేట) బిగ్బాస్ ఫేమ్ వర్షిని సౌందరాజన్, రాజులు నగరంలో సందడి చేశారు. బందరు రోడ్డులోని జహాపనా షోరూమ్ ప్రారంభ కార్యక్రమం లో పాల్గొన్న వారు ఆ స్టోర్ లోని మహిళల దుస్తులను ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ విజయవాడ నగరానికి రావటం, జహాపనా స్టోర్ను ప్రారం భించటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సాంప్రదాయ, ఆధునీకతను నగర ప్రజలు ఎంతో ఆదరిస్తారని అన్నారు.

టాప్-5 శాఖాహార ప్రోటీన్ వనరుల్లో బాదం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): ప్రపంచ ప్రోటీన్ దినోత్సవం సందర్భంగా, ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా సహకారంతో నిర్వహించిన కొత్త యుగోవ్ సర్వేలో ఎక్కువ మంది భారతీయులు శక్తిని అందించడంలో, బలమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడంలో ప్రోటీన్ యొక్క ముఖ్యమైన పాత్రను గుర్తించారని తేలింది. భారతదేశంలోని 17 నగరాల్లో 4,300 మంది స్పందనదారులతో నిర్వహించిన ఈ సర్వేలో, ప్రతి ముగ్గురు భారతీయులలో ఇద్దరు బాదంపప్పులను అధిక ప్రోటీన్ కలిగిన చిరుతిండిగా గుర్తించినట్లు తేలింది. భారతదేశంలోని టాప్-5 ప్రోటీన్ ఎంపికల్లో బాదం స్థానం పొందిందని సర్వే వెల్లడించింది. ప్రోటీన్ యొక్క సహజ వనరుగా బాదంను గుర్తించారు. ముఖ్యంగా కాలిఫోర్నియా బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, డైటరీ ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం, జింక్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాలు ఉంటాయి.

వచ్చే వారం మూడు సామ్‌సంగ్ గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వచ్చే వారం భారతదేశంలో మూడు కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేయడానికి సామ్‌సంగ్ సన్నాహాలు చేస్తోంది. గెలాక్సీ ఎ భారతదేశంలో సామ్‌సంగ్ యొక్క అత్యంత విజయవంతమైన స్మార్ట్‌ఫోన్ సిరీస్, సామ్‌సంగ్ ప్రతి సంవత్సరం లక్షలాదిగా ఈ ఫోన్లను విక్రయిస్తుంది. కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు గత సంవత్సరం విడుదల చేసిన గెలాక్సీ ఎ 35, గెలాక్సీ ఎ 55 స్మార్ట్‌ఫోన్‌లకు వారసులుగా ఉంటాయి. యువ వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు కొత్త డిజైన్, మెరుగైన మన్నిక, అధునాతన భద్రతను కలిగి ఉంటాయి. ఇవి సౌకర్యవంతమైన, సురక్షితమైన వినియోగదారు అనుభవాన్ని నిర్ధారిస్తాయి.

మినుములో అధికముగా రసాయనాలు పిచికారి : సుధారాణి

విశాలాంధ్ర-ఘంటసాల : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్ర వేత్తలు జిల్లాలో అన్ని మండ లాల్లో మినుము పంటను క్షేత్ర సందర్శన చేయటం జరిగిందని కెవికె సమన్వయకర్త డా. సుధారాణి పేర్కొన్నారు. అధికముగా రసాయనా లతో పాటుగా బలం మందులను కలిపి పిచికారీ చేస్తున్నారన్నారు, తెల్లదోమ ద్వారా వ్యాప్తి చేసే పల్లాకు తెగులు యాజమాన్యంలో అధిక మోతాదులో రసాయన పిచికారీ చేస్తున్నారన్నారు. మినుములో పేనుబంక, ఎర్ర నల్లి ఉధృతి . అధిక మోతాదులో రసాయన మందులను పిచికారి చేయకూడదన్నారు. నిర్దేశించిన మోతాదులోనే మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియచేశారు.

నేటి నుంచి గ్రాండ్ లాడ్జ్ ఆఫ్ సదరన్ ఇండియా వార్షిక ఇన్వెస్టిట్యూర్ మీట్

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : ఫ్రీ మేసన్స్ రీజినల్ గ్రాండ్ లాడ్జ్ ఆఫ్ సదరన్ ఇండియా వార్షిక ఇన్వెస్టిట్యూర్ మీట్ మార్చి ఒకటి రెండు తేదీలలో విజయవాడలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నట్లు సదరన్ రీజియన్ హెడ్ టీ ఎన్ మనోహరన్ తెలిపారు. బందరు రోడ్డు వై.వి.రావు హాస్పిటల్ రోడ్డులోని జీఆర్టి హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్రీ మేసన్స్ రీజినల్ గ్రాండ్ లాడ్జ్ సదరన్ రీజియన్ హెడ్ టిఎన్ మనోహర న్ మాట్లాడుతూ తమ ఫ్రీ మేషన్స్ లాడ్జ్ వార్షిక సమావేశాల గురించి సమగ్రంగా వివరించారు. దేశవ్యాప్తంగా 20వేల సభ్యత్వం ఉండగా అందులో 50 శాతం దక్షిణాది రాష్ట్రాల నుంచే ఉన్నారన్నారు. విజయవాడలో0 తమకుసొంత భవనం ఉందని, చెన్నైలో రెండున్నర ఎకరాల్లో తమకు భవనం ఉందన్నారు. ఇటీవలే చెన్నై లాడ్జ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. కోయంబత్తూర్ లో మెసానిక్ చిల్డ్రన్ హాస్పిటల్ ఏర్పాటు చేసి నామమాత్రపు ధరలకే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. జూన్ 24న బ్రదర్ హుడ్ డే నిర్వహిస్తున్నామని ఆరోసు మెసానిక్ వాక్ థాన్ చేపట్టామని చెప్పారు. విపత్తుల సమయంలో తమ ఫ్రీమేసన్స్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు మనోహరన్ వివరించారు. ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ అమర్నాథ్, రీజనల్ సెక్రటరీ వి శివకుమార్ తదితరులు మాట్లాడుతూ సమాజంలో జాతీయ భావం, సౌభ్రాతృత్వం పెంచే విధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. తమ సభ్యులంతా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ సంస్థను మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. విజయవాడలో నిర్వహిస్తున్న వార్షిక సమావేశాల ద్వారా కొత్తగా పదవులు చేపట్టబోయే వారికి ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. విలేకరుల సమావేశంలో ఆర్గనైజింగ్ కమిటీ కో చైర్మన్, సి ఛానల్ ఎండి టి వి రమేష్ బాబు, కిరణ్ కుమార్, సభ్యులు కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు